18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 08 ఏప్రిల్ 2025 | పేజీలు 13

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు 65 అర్జీలు

## అర్జీదారులకు చట్ట పరిధిలో న్యాయం జరిగే విధంగా చూస్తాం - జిల్లా ఎస్పీ వి రత్న



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** జిల్లావ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదులపై చట్టపరిధిలో విచారణ జరిపి తగు సమయంలో బాధితులకు న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు. సోమవారము జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో పాల్గొని 65, ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో చట్ట ప్రకారం విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఎస్పీ ఆదేశించారు. ఈ "ప్రజా ఫిర్యా దుల పరిష్కార వ్యవస్థ" కార్యాక్రమంలో కుటుంబ కల హాలు భూ సమస్యలు , సైబర్ మోసాలు ,ఉదోగం ఇప్పి స్తానని మోసాలు, ఆస్థి పంపకాలలు వంటి వాటిపై ఫిర్యాదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పిఎస్ డిఎస్పి ఆది నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

మిగతా 2లో



### ప్రజా సమస్యల అర్జీలను

# వేగంగా పరిష్కరించాలి..

### - జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

**అనంతపురము మేజర్ న్యూస్:** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి,

మిగతా 2లో

# జిల్లా ఆసుపత్రి అభివృద్ధి జరిగేనా?

- మంత్రి తలచుకుంటే.. 550 బెడ్లుగా ఉన్న జిజిహెచ్‌ను 1200 చేయలేరా..?
- సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి మరింత మంది వైద్య సిబ్బందిని నియమించలేరా..
- విధులకు డుమ్మా కొట్టి ఏకంగా బయటి క్లినిక్‌లలో పనిచేస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోలేరా..
- నేడు ఆసుపత్రిలో అభివృద్ధి పనులకు ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తోంది. అధికారం చేపట్టినప్పటి నుంచి జిల్లాకు చెందిన మంత్రి వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కోటి ఆశలతో జిల్లా ప్రజలు ఎన్నో ఆశలను ఆయన మీద పెట్టుకున్నారు. కనీసం ఏళ్ల తరబడిగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజల కోసం ఆయన ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లాకు అందించాల్సిన వైద్య ఆరోగ్య పరంగా ఏదైనా ప్రత్యేకమైన నిధులను కేటాయించి న్యాయం చేస్తారని ఎదురుచూస్తున్నారు. ఇందులో భాగంగా ఏళ్ల తర బడిగా వందల వేల సంఖ్యలో హాజరవుతున్న అనంతపురం ప్రభుత్వ సర్వ జన ఆసు పత్రి




వైద్యశాలకు ఎప్పటినుంచో కేవలం 550 బెడ్లతో కొనసాగుతున్న ఆసుపత్రిని 1200 దాని సామర్థ్యాన్ని పెంచి అందుకు అనుగుణంగా మందులను కేటాయించడం వైద్య సిబ్బందిని కేటాయించడం వంటి ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్నారు.

### నేడు అభివృద్ధి పనులకు శ్రీకారం..

నేడు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టేందుకు జిల్లాకు విచ్చేస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రితో పాటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో నెలకొన్న అనేక సమస్యలు సుడిగుండంలా ఎదురు చూస్తున్నాయి. ఆసుపత్రిలో విధులు నిర్వహించాల్సిన వైద్య బృందం ఆసుపత్రిని వదిలి ప్రైవేట్ బాటపడుతున్నారు. వాటిని కట్టడి చేయాల్సిన ఆర్ ఎం ఓ లు వారే స్థానికంగా లేకుండా కేవలం నామమాత్రపు విధులు నిర్వహిస్తూ ఆసుపత్రిని దౌర్భాగ్యమైన పరిస్థితికి దిగజార్చేలా వ్యవహరిస్తున్నారు. ఆసుపత్రిలో నిత్యం దినదిన గండంగా రోగులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కనీసం వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందారు.
ఏళ్లు గడుస్తున్నా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యుల బృందం లేక రోగులు సత మతమవుతున్నారు. విధులు

మిగతా 4లో

### సీతయ్యలాంటి..

# అధికారి కోసం ని(ప)రీక్ష..!

- నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుందా..!
- కొత్త అధికారితో ఫ్రెండ్లీ పోలీస్ కొనసాగుతుందా..?
- ఆ స్టేషన్ కు గతమంతా ఎన్నో గాయాలు, అవినీతి మరకలు..!




**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** సత్యం ధర్మం న్యాయం కనిపించే మూడు సింహాలు చట్టానికి న్యాయానికి, ప్రతిరూపాలైతే... కనిపించని నాలుగో సింహమేరా పోలీస్....!
అనే నినాదంతో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత పోలీసులదే. ప్రతి పేదోడికి సమాన న్యాయం జరగాలంటే పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తున్నాడు. అయితే కొందరు పోలీసులు చట్టాన్ని చేతిలోకి తీసుకొని మనం ఏది చెబితే అది చట్టం అనేలా బ్రస్టు పట్టిస్తున్నారు అన్న అపవాదు లేకపోలేదు. బుక్కరాయసముద్రం పోలీస్ స్టేషన్లో వరుస ఘటనలతో పోలీస్ అధికారులు కొందరు అవినీతి మరకలు అంటించుకుంటూ ప్రజలకు పోలీస్ వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లెల వ్యవహరించడం పట్ల పోలీస్ బాసులు దృష్టి సారించి ఎప్పటికప్పుడు అలాంటి వారి పై చర్యలు తీసుకుంటున్న చలనం లేకుండా పోతుందన్న అపవాదు మూటగట్టుకోవాల్సివస్తోంది. అయితే బుక్కరాయసముద్రం స్టేషన్కు సంబంధించి వరుస ఘటనలతో సీతయ్య లాంటి అధికారి కోసం మండల ప్రజలు ని(ప)రీక్షణ చేస్తున్నారు. ఇక్కడికి ఏ పోలీస్ అధికారి వచ్చిన తనదైన శైలిలో ప్రజలకు చేరువై సమస్యలు పరిష్కరించడంలో తనదైన ముద్ర వేసుకునేలా... సమస్యలను సమన్వయంతో పరిష్కరించలేక పోవడం ఇందుకు గమనార్హం. విభిన్న మైన రీతులలో అవినీతి నిందారోపణలు ఎదుర్కొంటూ పోలీస్ శాఖకు మచ్చ తెస్తున్నారు.

### దురుసు పోలీసు వద్దు బాబోయ్...!




మండలంలోని సమస్యలు పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించే విధంగా పోలీస్ ఉండాలి తప్ప.... రాజకీయ పార్టీలకు, కొందరు వ్యక్తులకు, కీలుబొమ్మగా మారి, పోలీస్ వ్యవస్థ అంటే ప్రజలు భయభ్రాంతులు గురయ్యేలా దురుసుగా

మిగతా 2లో

### వైభవంగా శ్రీ బూదగవి

# అభయాంజనేయ స్వామి నూతన రథోత్సవం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ బ్రూదగవి అభయాం జనేయ స్వామి నూతన రథోత్సవ వేడుకల్లో భాగంగా స్వామి వారి రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అర్చకులు కె. ఎల్ కాంతారావు స్వామి సోమవారం ఉదయం ఆలయంలో అభయాంజనేయ స్వామి మూలవిరాట్ కు విశేష అర్చన లు, విశిష్ట పూజలు జరిపారు. అనం తరం ప్రాతః కాల పూజ, అభిషేకం, 10.30 ని.లకు రథం హెూమం, తదుపరి గ్రామ పెద్దల సమక్షంలో భక్తులు ఆలయ ప్రాంగణం ముందు శాస్త్రోక్తంగా మడుగు తేరు లాగారు. తదనంతరం



మిగతా 2లో

# శివపురం గ్రామంలో వనభోజనాలు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని శివపురం గ్రామంలో సోమవారం వనభోజన కార్యక్రమాలు నిర్వహించినట్లు గ్రామ పెద్దలు రాముడు, పెద్ద వెంకటప్ప, తిరుపతయ్య, నాగేష్ ,తిరుపాలు,పట్టాభి, రమణారెడ్డి, వడ్డే ఆదినారాయణ తెలియజేశారు. ఈసందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ప్రతి ఏడాది శ్రీరామ నవమి అనంతరం వచ్చే మొదటి సోమవారం వనభోజనాల కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలియజేశారు.గ్రామస్థులంతా ఉదయం నుండి సాయంకాలం వరకు ప్రతి ఇంటిని మూసివేసి గ్రామంను వదిలి ఊరుబయట వంట,వార్పు నిర్వహించుకున్న అనంతరం గ్రామంలోకి వచ్చి ఇండ్లలో ప్రత్యేక పూజలు చేసుకుంటామని తెలియజేశారు.

# గడ్డివాములు దగ్ధం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని కల్యం గ్రామ శివారులో ముగ్గురు రైతులకు సంబంధించిన గడ్డివాముల దగ్ధం. గ్రామానికి చెందిన రామాంజనేయులు, సోమశేఖర, గ్రామ్ దాట్ల రామాంజనేయులు సంబంధించిన గడ్డివాములు సోమవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు గడ్డివాము నిప్పు అంటించడంతో మూడు కుప్పలు గడ్డివాములు దాదాపుగా రూ. లక్షమేర నష్టం వాటిలినట్లు రైతులు కన్నీరు మున్నీరు అయ్యారు. ఈ నేపథ్యంలో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికు సమాచారం ఇవ్వడంతో రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పారు. అయినప్పటికీ దాదాపుగా మూడు గడ్డివాములో కాలిపోయినట్లు రైతులు ఆవేదన చెందారు. ప్రభుత్వం రైతులకు బాసటగా నిలిచి , తమ వంతు సహాయ సహకారాలు అందించాలని రైతులు వేడుకున్నారు.

# మండలంలో కరువు సహాయక చర్యలు చేపట్టండి..



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండలంను ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించ డమే తప్ప ఇంత వరకు కరువు సహాయక చర్యలు చేపట్టలేదని సీపీఐ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సీపీఐ నాయకులు తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి సాకే గంగాధర్ మాట్లాడుతూ నార్పల మండలాన్ని కరువు మండలంగా ప్రభుత్వం ప్రకట్టించి చేతులు దులుపుకుందని ఇంతవరకు నార్పల మండలంలో ఎక్కడ కరువు సహాయక చర్యలు చేపట్టకపోవడం దారుణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు సుధాకర్ ,వ్యకాసం మండల కార్యదర్శి పెద్ద పెద్దయ్య, నారాయణప్ప అల్తాఫ్ ,సూరి, చంద్ర, శివశంకర, తిమ్మిరాజు, నాగేంద్ర పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ తరగతులు



గార్లదిన్నె మేజర్ న్యూస్ :మండలంలోని వెలుగు కార్యాలయంలో. మండల్ లెవెల్ కన్వర్ జంక్షన్ మీటింగ్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అందులో చేయవలసిన మోడల్స్ ఎటిఎం మోడల్,'ఏ ' గ్రేడ్ మోడల్, పీఎండ్స్ మోడల్స్ గురించి మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇందులో వెలుగు సంఘం సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, అందరూ కలిసి రైతులతో ప్రకృతి వ్యవసాయం పద్ధతులు రైతులు అందరూ పాటించి అధిక దిగుబడులు సాధించి.. అధిక లాభాలు పొందవచ్చునని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో ఏపీఎం మల్లికార్జున సీసీ రామాంజనేయులు, ఎంసీఏ నందిని ఐ సి ఆర్ పి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు

# అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండండి

## – రూరల్ సీఐ వెంకటరమణ



గుమ్మగట్ట(రాయదుర్గం), మేజర్ న్యూస్: ఆన్లైన్ బెట్టింగ్, మట్కా, పేకాట తో పాటు ఇతరత్ర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని రూరల్ సీఐ వెంకట రమణ తెలిపారు. గుమ్మగట్ట మండలం దేవరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన చట్టాలపై అవగాహన కల్పించారు. బాలికలు, యువతులు, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, ఈవ్ టీజింగ్ చేయడం నేరమన్నారు. అలాంటి వారిపై ఫోక్సో, శక్తి చట్టం కింద కేసు నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు. అలాగే పండుగలు, జాతరలు, దేవర ల్లో అందరూ కలిసిమెలిసి సంతోషంగా సంబరాలు చేసుకోవాలన్నారు. అనవసరంగా రెచ్చగొట్టడం, గొడవలకు ఉసిగొల్పడం చేస్తే సహించేది లేదన్నారు. కులాల పేరుతో దూషిస్తే ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఈశ్వరయ్య, పోలీలుసులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల అర్జీలను వేగంగా పరిష్కరించాలి..

**మొదటి పేజీ తరువాయి**

డిప్యూటీ కలెక్టర్ లు తిప్పేనాయక్, ఆనంద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 392 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ లో 89% అర్జీలు పరిష్కరించామన్నారు, రాబోవు రోజులలో స్వయంగా కలెక్టర్ గారు, జాయింట్ కలెక్టర్ గారు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్స్, రీ పిటిషన్ గా ఉన్న వాళ్ల ఇంటికి లేదా పొలానికి వెళ్లి పరిశీలించి దానిని పరిష్కరిస్తామన్నారు. మరియు రాండంగా పిటిషనర్ల ఫోన్ నెంబర్ తీసుకుని వాళ్లకు ఫోన్ చేసి ఎలా జరిగిందని తెలుసుకోవడం జరుగుతుందన్నారు. పంచాయతీ సెక్రటరీలు, వార్డు అసిస్టెంట్లు పి జి ఆర్ఎస్ పై ఫీడ్బ్యాక్ కూడా తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామచంద్రారెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హౌసింగ్ పిడి సైలజ, ఐసిడిఎస్ పిడి నాగమణి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డా.ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి,ఎల్డిఎం నర్సింగరావు, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, డిపిఓ నాగరాజు నాయుడు, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డ్వామా పీడీ సలీమ్ భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్సీ శేషాద్రి శేఖర్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, సర్వే ఏడి రూప్ల నాయక్, డిఈఓ ప్రసాద్ బాబు, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డీసీఓ అరుణకుమారి, హార్టికల్చర్ డీడీ నరసింహారావు, ఫిష్ రీస్ డిడి శ్రీనివాస్ నాయక్, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, అధికారులు,పాల్గొన్నారు.

# సీతయ్యలాంటి.. అధికారి కోసం ని(ప)రీక్ష..!

**మొదటి పేజీ తరువాయి**

ప్రవర్తించే అధికారులు వద్దు బాబోయ్ అంటూ మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుందా...!**

పోలీసులు ఫిర్యాదుదారుల పట్ల వ్యవహరించే తీరును బట్టి, ఇద్దరి మధ్య వచ్చే సమస్యను పరిష్కరించే దాని పట్ల సుముఖత చూపితే ఆ అధికారి పట్ల , పోలీస్ స్టేషన్ పట్ల గౌరవం పెరుగుతుందని దీనివల్ల నోరు మంచిదైతే ఊరు కూడా మంచిది అవుతుంది అన్న పెద్దల సామెతలు నిజం చేకూర్చలేకపోతున్నారు. ఇకముందు ఫ్రెండ్లీ పోలీస్ నినాదంతో మండల ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ సమస్యలు పరిష్కరించడంలో పోలీసులు తమదైన ముద్ర వేసుకొని, గతంలో ఆ స్టేషన్కు తగిలిన గాయాలు అవినీతి మరకలు చెరిపివేసే అధికారి వస్తే తప్ప ఈ పోలీస్ స్టేషన్ సమస్య సద్దుమణిగేలా లేదు . ఏది ఏమైనా నికార్సయిన సీతయ్య లాంటి మంచి అధికారి ఇక్కడికి రావాలని మండల ప్రజలు పోలీస్ బాస్ ను వేడుకుంటున్నారు. తగినంత పోలీసు సిబ్బంది స్టేషన్కు లేకపోవడం కూడా సమస్యలు పై దృష్టి పెట్టలేకపోవడం కూడా ఇదొక కారణంగా చెప్పవచ్చు. సమస్యల పరిష్కరిస్తూ సత్యమేవ జయతే అనే నినాదంతో మండల ప్రజలు మంచి అధికారులకు సహాయ సహకారాలు అందించవలసిన బాధ్యత ప్రజలపై కూడా ఉంది.

# వైభవం శ్రీ బూదగవి అభయాంజనేయ స్వామి నూతన రథోత్సవం

**మొదటి పేజీ తరువాయి**

సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కొనసాగించారు. సాయంత్రం ఆలయం పడమర గోపురం ఎదుట రథాన్ని సుగంధ పుష్పాలతో అలంకరించి సిద్ధం చేశారు. అర్చకులు కెవిఎల్ కాంతారావు స్వామి పురోహితులతో కలిసి సీతా రామలక్ష్మణ, ఆంజనేయ స్వాముల ఉత్సవ విగ్రహాలను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి, గ్రామ పెద్దల తో కలిసి ఊరేగింపుగా నూతన రథం వద్దకు తీసుకెళ్లి కొలువు దీర్చారు. వేద పండితులు రతాంగ హెూమాన్ని నిర్వహించి, బలిహరణ పూజలు జరిపి నిర్దేశిత సమయానికి రథోత్సవాన్ని ప్రారంభించారు. జైశ్రీరామ్, జై జై అభయాంజనేయ స్వామి అను నామస్మరణతో, భక్తజన సందోహం నడుమ నూతన రథోత్సవాన్ని నేత్రానంద భరితంగా గ్రామ శివారు వరకు లాగారు. అక్కడి నుంచి రథాన్ని ఆలయ ప్రాంగణానికి చేర్చి, ఆలయము చుట్టూ ప్రదక్షిణలు జరిపి యధాస్థానానికి చేర్చారు. నూతన రథోత్సవాన్ని తిలకించేందుకు గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లులో లోటుపాట్లను

# ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం - ఎమ్మెల్యే




**తాడిపత్రి మేజర్ న్యూస్:** కేంద్రం వెంటనే వక్ఫ్ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి అని ముస్లిం మత పెద్దలు అన్నారు. సోమవారం అశోక పిల్లర్ సర్కిల్లోని కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. సేవ్ వాక్ఫ్ సేవ్ కానిస్టిషన్ అంటూ ప్లా కార్డులతో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మత గురువులు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ కి చెందిన వాక్ఫ్ ఆస్తులపై ప్రభుత్వంలో జోక్యం తగదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా నడుస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీలకు అండగా నిలవాలని అన్నారు.ముస్లింల పట్ల వివక్ష తగదని అన్నారు.వాక్ఫ్ చట్టాన్ని కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలని లేదంటే దేశవ్యాప్తంగా నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం - ఎమ్మెల్యే**

వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లులో లోటుపాట్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం అని ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి అన్నారు. మైనారిటీ పెద్దలు మరియు ముస్లిం సోదరులు తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి ని జెసి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వారి ఆహ్వానం మేరకు వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు కు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన దీక్షా శిబిరం వద్దకు ర్యాలీ గా వెళ్ళి ముస్లిం మత గురువులతో కలసి అర్జీని స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే జేసీ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లులో ఏవైనా లోటుపాట్లు ఉంటే తప్పకుండ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది. ముస్లిం సోదరులు ఇచ్చిన అర్జీని తక్షణం మెయిల్ ద్వారా ముఖ్యమంత్రి పంపుతామని తెలిపారు. కూటమి ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధి కోసం కట్టుబడి ఉంది అని అన్నారు. తాడిపత్రిలోని ముస్లిం సమాజం గత 40 ఏళ్లుగా తమ కుటుంబానికి అండగా నిలిచింది అని, ముస్లిం సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడు తోడు ఉంటానని అయన సభాముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, టిడిపి మైనార్టీ నాయకులు, ముస్లిం లు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లత్తవరం గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించండి

**-రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు వినతి**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని లత్తవరం గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులు సమకూర్చి, తమ వంతు తోడ్పాటు అందించాలని మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప గ్రామస్తులతో కలిసి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ హంద్రీనీవా కాలువ వెడల్పు పనుల పరిశీలనలో భాగంగా ప్రధాన కాలువ లత్తవరం బ్రిడ్జిని సోమవారం పరిశీలించారు. మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప గ్రామస్తులతో కలిసి మంత్రి కేశవ్ కు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలతో కూడిన వినతి పత్రాన్ని ఆయన మంత్రికి సమర్పించారు. హంద్రీనీవా కాలువ వెడల్పు పనుల్లో భాగంగా ఇరువైపులా ఉన్న సాగు భూమిని సర్వే చేసి సరిహద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. లత్తవరం - చిన్న ముష్టూర్ గ్రామాల మధ్య బిటి రోడ్డు ఏర్పాటు చేయాలని విన్నవించారు. అభివృద్ధి పనుల వివరాలను పరిశీలించిన ఆర్థిక మంత్రి కేశవ్ సానుకూలంగా స్పందించారు. గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు వేగవంతం చేసినందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోనంపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు సైన్స్ ఎక్స్ పోజర్ విజిట్ కు ఎంపిక



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కోనంపల్లి ప్రాథమికోన్నత పాఠశాల నుండి పదిమంది విద్యార్థులు సైన్స్ ఎక్స్పోజర్ విజిట్ కు ఎంపిక కావడం జరిగిం దని ఎంఈఓ మల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు సూర్యనారాయణ తెలిపారు. అనంతరం మాట్లాడుతూ 2023-24 ఇన్స్పైర్ డిస్టిక్ లెవెల్ కు ఎంపికైన అయిన విద్యార్థులు ముగ్గురు, 2024-25 ఇన్స్పైర్ డిస్ట్రిక్ట్ లెవెల్ కు సెలెక్ట్ అయిన విద్యార్థులు 3, మరియు 2024-25 సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ కు డిస్టిక్ లెవెల్ కు ఎంపికైన ఇద్దరు విద్యార్థులు, 2024-25 నేషనల్ సైన్స్ డే కాంపిటీషన్లో డిస్టిక్ లెవెల్ లో విజయం సాధించిన ఇద్దరు విద్యార్థులకు సైన్స్ ఎక్స్పోజర్ విజిట్ కు అవకాశం లభించింది. ఈ విద్యార్థుల ఇన్స్పిరేషన్తో ఇంకా అందరూ విద్యార్థులు విజ్ఞాన రంగంలో అభివృద్ధి సాధించాలని మండల విద్యాధికారులు తెలియజేయడం జరిగింది. విద్యార్థులు ప్రతిభ కనపరిచేందుకు తోడ్పాటు అందించిన ప్రధానోపాధ్యాయులకు, సైన్స్ ఉపాధ్యాయురాలు సుధా మాధవి, ఇతర టీచర్లను అభినందించడం జరిగింది.

## వాల్మీకి విగ్రహ ప్రతిష్టలో పభుత్వ విప్ కాలవ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కణేకల్ మండల పరిధిలోని హనకనహాల్ గ్రామంలో సోమవారం జరిగిన వాల్మీకి విగ్రహ ప్రతిష్టలో ప్రభుత్వ విప్పు కాలువ శ్రీనివాసులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ మహర్షి వాల్మీకి రామాయణాన్ని రచించి ఒక గొప్ప కావ్యాన్ని అందించాడు అన్నారు. మహర్షి వాల్మీకిని ఆదర్శంగా తీసుకొని గ్రామాలలో ప్రజలు గొడవలకు పోకుండా అందరితోనూ స్నేహభావంతో ఉంటూ జీవనాన్ని కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్, రాయదుర్గం మార్కెట్ మాజీ అధ్యక్షులు ఎస్కే మల్లికార్జున, టీడీపి నాయకులు నాగార్జున, సిబి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన వండ్రయ్య



**కనేకల్లు, మేజర్ న్యూస్:** కనేకల్ మండల ప్రజా పరిషత్ ఎంపీపీగా వండ్రయ్య సోమవారం బాధ్యతలను చేపట్టారు. ఎండిఓ శ్రీనివాసులు సమక్షంలో ఎంపీపీ తన బాధ్యతలను స్వీకరించారు. ప్రజల సమస్యల విషయంలో అధికారులు నిష్పక్షపాతంగా పనులు చేయాలని ఆయన ఆదేశించారు. మాజీ ఎంపీపీ రాజగోపాల్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు మారెన్న, కనేకల్ మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డిలు కొత్త ఎంపీపీ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాకెట్ల గ్రామంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రజారోగ్యం మెరుగుపరిచేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో రకాల ఆరోగ్య పథకాలను అమలు చేస్తోందని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ, సిహెచ్ఓ నాగ రంగయ్య తెలిపారు. సోమవారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఏప్రిల్ 7వ తేదీ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకుంటామని గుర్తు చేశారు. ఇందులో భాగంగా ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యకరమైన ప్రారంభం, ఆశాజనకమైన భవిష్యత్తు అనేది నేటి ఆరోగ్య దినోత్సవ నినాదమని చెప్పారు. మాత శిశు మరణాల నియంత్రణకు ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టినట్లు, వాటి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆసుపత్రిలో ప్రసవాల కోసం అనేక సదుపాయాలు కల్పించారని, ప్రజారోగ్యం మెరుగుపరచడానికి ఎప్పటికప్పుడు కొత్త కొత్త సదుపాయాలు అందుబాటులోకి తెస్తున్నట్లు, వాటిని ప్రజలు వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. ఆరోగ్య సిబ్బంది గ్రామస్తులతో కలిసి ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేఖర్, ఏఎన్ఎం పద్మావతి, జి ఎన్ ఎం కుమారి భాయ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి పనుల పరుగులు

**పట్టణంలోని 17వ వార్డులో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పట్టణాలతో పాటు గ్రామాల్లో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకొట్ల రాజేష్, పార్టీ నాయకులు వేల్పుల శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో, పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు సూచన మేరకు పంచాయతీ గౌరవ సభ్యులు పాటిల్ నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం 17వ వార్డులో పలు అభివృద్ధి పనులకు భూమి పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. వార్డులోని విశ్రాంత ఉద్యోగి రామకృష్ణ ఇంటి దగ్గర సిమెంటు రోడ్డు, సన్నప్పయ్య ( భాస్కర్ స్టుడియో ) ఇంటి వద్ద, ఎల్.ఐ. సి గోవిందు ఇంటి ముందు, సీతా శాంతి బాబు ఇంటి పక్కన కల్వర్టు పనులకు భూమి పూజలు నిర్వహించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని నాయకులు గుత్తేదారుకు సూచించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో వైకాపా ప్రభుత్వం అభివృద్ధి పనులను గాలికి వదిలేసిందని, గుంతలు పడి అధ్వానంగా తయారైన రోడ్లలో కనీసం గంపెడు మట్టి వేయకుండా వాటిని గాలికి వదిలేసారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో రోడ్ల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిందని కొనియాడారు. చాలా కాలంగా స్థానికులు కల్వర్టులు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, రాష్ట్ర ఆర్థిక మంత్రి కేశవ్ వాటిని మంజూరు చేసి అవసరమైన నిధులు కేటాయించినందుకు వార్డు సభ్యులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వేల్పుల వాసుదేవుడు, బూత్ కన్వీనర్ ప్రసాద్, శంకర్ ముకుంద, జగన్నాథ్, కట్టుబడి కలందర్, హూతూరు భాష, మెకానిక్ రెహమాన్, మద్దికేర అన్వర్, పామిడి సలీం, స్థానికులు ఇర్షాద్, అబ్దుల్, దావుద్, ముస్తక్, నిసార్, ఉబేదుల్లా, కాంట్రాక్టర్ ముష్టూర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చెప్పినా పట్టించుకోరా?

**స్థలం కోసం ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించిన దివ్యాంగులు**



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో దివ్యాంగులకు కేటాయించిన స్థలాన్ని తమకు ఇవ్వాలని కుందుర్పికి చెందిన దివ్యాంగుల సంఘం నాయకులు సోమవారం కళ్యాణదుర్గం ఆర్డీవో కార్యాలయంను ముట్టడించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో దివ్యాంగులు కోసం రెవిన్యూ అధికారులు కేటాయించిన స్థలాన్ని అప్పటి మాజీమంత్రి ఆధ్వర్యంలో కొంతమంది నిర్లక్ష్యం కారణంగా తమకు దక్కకుండా పోయిందన్నారు. ఈ విషయం ప్రస్తుత ఎమ్మెల్యే దృష్టికి గత 3నెలల క్రితం దివ్యాంగులు సమస్యను చెప్పుకొన్నారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి కళ్యాణదుర్గం ఆర్డీఓ కుందుర్పి రెవెన్యూ అధికారులకు వెంటనే కోర్టులో కౌంటర్ ఫిల్ చేసిన వెంటనే ఆ కాఫీ నాకు అందజేయాలని ఆదేశించారు. ఇదే విషయం పదుల సార్లు దివ్యాంగులు కుందుర్పి రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆర్డీవో ను కలిసి వినతి పత్రం అందజేసిన కళ్యాణదుర్గం పీసీసీ సభ్యులు మరియు కుందుర్పి దివ్యాంగుల సమాఖ్య నాయకులు ఎమ్మెల్యే మా సమస్యను పరిష్కరించి దివ్యాంగులకు న్యాయం చేయాలని మీడియా ముఖంగా వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కుందుర్పి సమాఖ్య ప్రెసిడెంట్ వెంకటేష్, మల్లిస్వామి, ఆత్మకూరు, కళ్యాణదుర్గం, సెట్టూరు బ్రాహ్మసముద్రం దివ్యంగుల ప్రెసిడెంట్లు గంగన్న, నారాయణస్వామి, రామంజి, నరసింహులు, ఈరన్న, అంజయ్య మొదలైన దివ్యాంగులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ




**శింగనమల, మేజర్ న్యూస్ :** బుక్కరా యస ముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ తహేరున్నిసా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. మెడికల్ అధికారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ ఏడవ తారీఖున ప్రపంచ ఆరోగ్య దినోత్సవం మనం జరుపుకోవడం జరుగుతుందని వారు తెలియజేశారు. ఈసారి ఈ ప్రపంచ దినోత్సవం సందర్భంగా సుస్థిరమైన భవిష్యత్తు కోసం భారతీయ ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేయడం ముఖ్య నినాదంగా తీసుకోవాలని వారు తెలియజేశారు. ఇంకా వారు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నాడు మన గ్రహాన్ని ఆరోగ్యవంతంగా మార్చేందుకు కృషి చేస్తున్న వారందరికీ మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఆరోగ్య మౌలిక సదుపాయాలను పెంపొందించడానికివైద్య ఆరోగ్య శాఖ పనిచేస్తుందని తెలియజేశారు. ఆరోగ్యకరమైన ప్రారంభం ఆశాజనిక భవిష్యత్తు అనే థీమ్ తల్లి మరియు నవజాతి శిశువుల ఆరోగ్యం పై దృష్టి సారించి నివారించదగిన మరణాలను అంతం చేయాలని మహిళల దీర్ఘకాలిక శ్రేయస్సు ప్రాధాన్యత ఇవ్వాలని, తల్లి మరియు పిల్లలు ఆరోగ్యాన్ని మెరుగుపరచాలని, డిజిటల్ ఆరోగ్య కార్యక్రమాలు విస్తరించాలని వారు తెలియజేశారు. ర్యాలీలో ఆరోగ్యమే మహాభాగ్యము, ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ - ఆనంద ఆంధ్ర ప్రదేశ్, సమతుల్య ఆహారం ఆరోగ్యానికి సోపానం, మంచి హారం తీసుకోండి మంచి ఆరోగ్యాన్ని పొందండి, హెల్త్ ఈజ్ వెల్త్ అనే నినాదాలతో ర్యాలీ పూర్తి చేయడం జరిగింది. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మోహన్ రావు, సూపర్వైజర్ జానీ రాజ్, హెల్త్ అసిస్టెంట్ ధనుంజయ, ఆనంద్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ జయంతి, మహిళా ఆరోగ్య కార్యకర్త వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు పుష్పావతి, ప్రసన్న, లక్ష్మి, వాణి, సునీత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తమ క్యాడెట్ అవార్డు ప్రదానోత్సవం..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల ఎన్సిసి అవార్డు గ్రహీత, కర్నూలు గ్రూప్ యొక్క కొప్పోలు రోజిత, నేషనల్ క్యాడెట్ కార్ప్స్ జేఎన్టీయూఏ సిఈఏలో ప్రతిష్టాత్మకమైన ఉత్తమ క్యాడెట్ అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా కల్నల్ ఎల్. డి. రౌడ్రేజ్ మాట్లాడుతూ.. ఆమె అసాధారణ నాయకత్వ నైపుణ్యాలను ప్రదర్శించినదని, శిబిరాలలో అత్యుత్తమ ప్రదర్శన పోటీలు, సమాజ సేవ పట్ల బలమైన నిబద్ధత, సామాజిక బాధ్యత తో ఆమెకు ఈ విజయం సాధ్యం అయింది. ఈ వేడుక జేఎన్టీయూఏ సిఈఏ ఎన్సిసి కి అత్యుత్తమ కృషి చేసినందుకు క్యాడెట్‌గా వారి ఆదర్శప్రాయమైన పనితీరుకు గుర్తింపు ఇచ్చిందని, ఎన్సిసి లోని వివిధ పాత్రల ద్వారా ఈ అద్భుతమైన విజయానికి జేఎన్టీయూ అనంతపురం ఎన్సిసి కమ్యూనిటీ కొప్పోలు రోజితకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ అవార్డు ఎన్సిసి జేఎన్టీయూఏ కి అంకితభావం ఎన్సిసి పట్ల మక్కువకు నిదర్శనంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ విజయం వారి అసాధారణ నాయకత్వం, క్రమశిక్షణ, సంస్థ పట్ల అంకితభావానికి నిదర్శనంగా మారింది. ఈ అవార్డు ప్రదానోత్సవంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సుదర్శన్ రావు, జెఎన్‌టియు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. చెన్నారెడ్డి, 6 (ఎ) గర్ల్స్ బిల్డింగ్ యూనిట్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎల్. డి. రౌడ్రేజ్, ఎ.ఎన్.ఓ. క్యాంప్ ఆఫీసర్ డాక్టర్ శారద, పి.ఐ. సిబ్బంది అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## అధునాతన ఫీచర్‌లతో అర్బన్ క్రూయిజర్ హైరైడర్



అనంతపురం, మేజర్ న్యూస్ : టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) అర్బన్ క్రూయిజర్ హైరైడర్లో భద్రత, సౌకర్యం, సౌలభ్యాన్ని పునర్నిర్వచించే ఫీచర్ అప్డేట్లను ప్రవేశపెట్టినట్లు షోరూం నిర్వాహకులు వెల్లడించారు. మొట్టమొదటి సెల్ఫ్-ఛార్జింగ్ స్ట్రాంగ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ ఎస్‌యువిగా గుర్తింపు పొందిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఇప్పటికే 1 లక్ష వాహనాల అమ్మకాల మైలురాయిని దాటింది. ఇది దాని వినూత్న సాంకేతికత, అసాధారణమైన ఇంధన సామర్థ్యం, శక్తివంతమైన పనితీరు, ప్రీమియం డ్రైవింగ్ అనుభవంతో హృదయాలను గెలుచుకుంటూనే ఉందన్నారు. అర్బన్ క్రూయిజర్ హై రైడర్ కోసం బుకింగ్ ఇప్పుడు తెరవబడ్డాయి. కస్టమర్లు తమ సమీప టయోటా డీలర్ షిప్ ను సంప్రదించాలని, లేదా ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు.

## కుస్తీ పోటీల్లో విజయం సాధించిన వారికి బహుమతులు అందజేత



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురంలో శ్రీరామ నవమి పండుగ పురస్కరించుకొని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ సూగూరు ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద జరిగిన సాంప్రదాయ కుస్తీ పోటీ కార్యక్రమం మాస్టర్ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ రాష్ట్ర కన్వీనర్ కెవి చలపతి పోటీలలో నెగ్గిన వారికి మని శరణ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పల్లె పల్లెకు హనుమాన్ వ్యాయామసాల ప్రారంభించి పిల్లలను ప్రతి ఒక్కరిని కూడా యోధులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నగర అధ్యక్షులు నాగరాజు ప్రసాద్, రిటైర్డ్ ఏఎస్ఐ లోకేష్, సూగూరు రామకృష్ణ లైఫ్ వరల్డ్ ఉదయ కుమార్, ఉమర్ ఫరూఖ్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురం ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శిగా వీరయ్య



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శిగా వీరయ్య సోమవారం చౌడేశ్వరి కాలనీ ఎమ్మెల్యే కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. గతంలోనూ కొంతకాలం ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేశారు. హిందూపురం నియోజకవర్గ పరిధిలోని సమస్యలపై దృష్టి సారించి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## వైభవంగా ఓబులాపురం ఆంజనేయ స్వామి రథోత్సవం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ఓబులాపురం గ్రామంలో ఆంజనేయ స్వామి రథోత్సవం సోమవారం భక్తజన సందోహం నడుమ వైభవంగా గ్రామస్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయం నుంచి సుప్రభాత సేవతో మొదలకొని కుంకుమార్చన, ఆకు పూజ, మహా నివేదన, పుష్పాలంకరణ, మహా మంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ మూర్తిని ప్రత్యేకంగా అలంకరించి రథోత్సవంలో కొలువు తీర్చారు. అనంతరం భక్తులు జయ జయ హనుమా, భక్తులు నామస్మరణతో మార్మోగింది.

# పీఎం శ్రీ పథకం విద్యార్థులకు అద్భుతం

**- నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం - డిజిటల్ పద్ధతిలో విద్యాబోధన ప్రయోగశాలలు**

**- రాష్ట్రం అగ్రస్థానం - 2022లో అంకురార్పణం**



కృష్ణప్ప డీఈఓ

**శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పీఎం శ్రీ పథకం విద్యార్థులకు అద్భుతమైన వరం లాంటిది. పీఎం శ్రీ (ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకాన్ని 2022 లో ప్రారంభించడం జరిగింది. పాఠశాలల్లోని విద్యార్థుల సమగ్ర ప్రగతి లక్ష్యంగా నేరుగా పాఠశాలలకు నిధులు అందజేసే పిఎం శ్రీ పథకం ద్వారా నాణ్యమైన విద్య అందించేలా నిధులు మంజూరు చేస్తున్నారు. 2022 -23 సంవత్సరం మొదటి విడత, 2024-25 రెండో విడత, తాజాగా మూడో విడత నోటిఫికేషన్ విడుదల కావడం జరిగింది.

### - శరవేగంగా జరుగుతున్న పీఎంశ్రీ పనులు



దేవరాజు, జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్

పీఎం శ్రీ పాఠశాలల పనులు శరవేగంగా జరుగుతున్నాయి . ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం కింద జిల్లావ్యాప్తంగా 44 పాఠశాలల్లో 9.14రూ.కోట్ల విలువైన పనులు రెండు విడతల్లో మొదలయ్యాయి. ఇందులో ఇప్పటికే కొన్ని పూర్తయ్యాయి. మొదటి విడతలో 12 పాఠశాలల్లో కెమిస్ట్రీ ల్యాబ్స్ పనులు శరవేగంగా పూర్తి చేసి, జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది. రాష్ట్ర ఉన్నతాధికారుల నుంచి సమగ్రశిక్ష జిల్లా అధికారులకు ప్రశంసలు దక్కాయి. మొదటి విడతలో రూ. 3.12 కోట్ల తో కెమిస్ట్రీ ల్యాబ్స్ , లైబ్రరీ రూమ్స్, కిచెన్ గార్డెన్ల, ప్లేగ్రౌండ్స్ పనులు చేపట్టారు.

### ఎంపికైన పాఠశాలలు ఇవే

నసనకోట లోని ఎమ్జే పి ఏపీఎస్ డబ్ల్యూఆర్ బాలికల పాఠశాలల, రోళ్ళలోని ఎమ్‌జేపి ఏపీఎస్ డబ్ల్యూఆర్ బాలుర పాఠశాల, కొడిగెనహళ్లి ఏపీఎస్డబ్ల్యూఆర్ బాలుర పాఠశాల, పరాకూవాండ్లపల్లి టీ డబ్ల్యూ ఆర్ ఎస్ బాలుర పాఠశాల,కనగానపల్లి , బూదిలి, గాండ్లపెంట, గుడి బండ, పులమతి, రొద్దం,తాడిమర్రి, నల్లమాడ జిల్లా పరిస్థత్ ఉన్నత పాఠశాలలో కెమిస్ట్రీ ల్యాబ్స్, నసనకోట లోని ఎమ్ జే పి ఏ పీ ఎస్ డబ్ల్యూ ఆర్ బాలికల పాఠశాలల, రోళ్ళ లోని ఎమ్ జే పి ఏపీఎస్ డబ్ల్యూఆర్ బాలుర పాఠశాల, కొడిగెనహళ్లి ఏపీఎస్ డబ్ల్యూఆర్ బాలుర పాఠశాల, నంబులపులకుంట, సోమందపల్లి, మేడాపురం, అమిదలగొంది, కొండకమర్ల, కొత్తచెరువు, సిద్దరాంపురం,జిల్లా పరిస్థత్ ఉన్నత పాఠశాల, జాగరాజుపల్లి, అమరాపురం, ఆగలి, దేవి రెడ్డిపల్లి మోడల్ స్కూళ్లలో.. గుంటూరు ప్రైమరీ స్కూల్, టేకులోడు రెసిడెన్షియల్ స్కూల్ తెలిపిన పాఠశాలలో ప్లే ఫీల్డ్స్,ప్రగతి తదితర అంశాలను పరిశీలించి, ఈ పథకానికి ఎంపిక చేస్తారు. ఎంపికైన పాఠశాలల్లో కంప్యూటర్ (స్మార్ట్ క్లాస్)రూమ్స్, కెమిస్ట్రీ ల్యాబ్స్, సైన్స్ ల్యాబ్స్, ప్లే ఫీల్డ్స్ , ఎలక్ట్రిసిటీ, ఇంటర్నెట్ కనెక్షన్ తదితర వసతులు కల్పిస్తారు.. జిల్లాలో ఫేజ్ - 1, ఫేజ్ 2 కింద 44 పాఠశాలలను ఎంపిక చేశారు. మొదటి విడతలో 37 రెండో విడతలో 8 పాఠశాలలను ఎంపిక చేశారు. మొదటి విడత పనులు ఇప్పటికే పూర్తిగాకా, రెండో విడత పనులు కూడా స్లాబ్స్ వేయడం జరిగింది వీటిని కూడా మే చివరికి పూర్తి కానున్నాయి.

### రూ.9.14 కోట్ల పనులు

ఫేజ్ -1 ఏ కింద ప్రభుత్వ పాఠశాలల్లో పలు రకాల అభి వృద్ధి పనులు చేపట్టారు. ప్రస్తుతం 24 కిచెన్ గార్డెన్లు , 15 ర్యాంప్స్ అండ్ హ్యాండ్ రెయిల్స్ వర్క్స్, 24 రేయిన్ హార్వెస్టింగ్ వర్క్స్ గీస్, సోలార్ ప్యానల్స్ వర్క్స్, 18 బాలికల బాత్రూమ్స్ నిర్మాణలు సాగుతున్నాయి.. వీటితోపాటు రూ.23.10 లక్షల వ్యయంతో 8 పాఠశాలల్లో లైబ్రరీ రూమ్స్ 18.50 లక్షల వ్యయంతో కంప్యూటర్ రూమ్స్,రూ.23.10 లక్షల వ్యయంతో 3 పాఠశాలల సైన్స్ ల్యాబ్స్ పనులు కొనసాగుతున్నాయి. మొత్తంగా 15 పనులను రూ.3.28 కోట్ల తో చేపట్టారు. ఈ నెలాఖరు లోపు పనులన్నీ పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.



అబ్దుల్ మాలిక్ అకాడమిక్ మానిటరింగ్ అధికారి

### రాష్ట్రంలో అగ్రస్థానం

పీఎంశ్రీ అభివృద్ధి పనుల్లో జిల్లా రాష్ట్రం లో ముందంజలో నిలిచింది. మొదటి విడతలో చేపట్టిన పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. ముఖ్యంగా మొదటి విడతలో కెమిస్ట్రీ ల్యాబ్స్ ,ప్లేగ్రౌండ్స్ అభివృద్ధి చేసి, క్రీడా పరికరాలు స్కూళ్లకు సమకూర్చారు. ఒక్కో కెమిస్ట్రీ ల్యాబ్ రూ.15.58 లక్షల తో ఏర్పాటు చేశారు. ఇలా 12 స్కూళ్లలో కెమిస్ట్రీ ల్యాబ్ కు అభివృద్ధి చేశారు. మొత్తం రూ.1.90 కోట్లతో కెమిస్ట్రీ ల్యాబ్ చాలా త్వరగా పూర్తి చేశారు. ఈ అంశంలో రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. దీంతో రాష్ట్ర ఉన్నతాధికారులు సమగ్ర శిక్ష జిల్లా అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా 25 పాఠశాలలకు ప్లే గ్రౌండ్ మంజూరయ్యాయి. 25 పాఠశాలల్లో ఒక్కో పాఠశాలలకు రూ.5 లక్షలు వెచ్చించి మైదానాల అభివృద్ధి చేశారు. పలు రకాల క్రీడా పరికరాలువిద్యార్థులకు సమకూర్చారు.

### రెండో విడత మొదలు..

రెండో విడత ప్రభుత్వం 8 పాఠశాలలను ఎంపిక చేసింది. ఇందుకుగాను కంప్యూటర్ రూమ్, లైబ్రరీ రూం సైన్స్ ల్యాబ్స్ కోసం రూ. 328.00 లక్షలు మంజూరు చేశారు. క్రీడా మైదానాల అభివృద్ధి, క్రీడా పరికరాల కోసం ఒక్కో పాఠశాలకు రూ.-లక్షలు చొప్పన ఇచ్చారు. రెండో విడత పనులు కూడా మొదలయ్యాయి. మరో రెండు నెలల్లో ఇవి పూర్తవుతాయని సమగ్ర శిక్ష అధికారులు చెబుతున్నారు.

## జిల్లా ఆసుపత్రి అభివృద్ధి జరిగేనా?

మొదటి పేజీ తరువాయి

నిర్వహించే సిబ్బంది ఇష్టాను సారంగా వ్యవహరిస్తూ ఏకంగా అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మార్చేశారు. సిబ్బంది కూడా తమ విధులను ఇష్టానుసారంగా నిర్వహిస్తూ కనీసం పర్యవేక్షణ లేకుండా దౌర్భాగ్యమైన పరిస్థితి అక్కడ నెలకొంది. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు లేక రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

మౌలిక వసతుల కల్పనలో అధికారుల నిర్లక్ష్యం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పనలో అధికారుల నిర్లక్ష్యం పెద్ద ఎత్తున కనిపిస్తోంది. రోగులకు కనీస అవసరాలను కూడా తీర్చడంలో అధికార యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందింది. పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది వ్యవహారం రోజురోజుకు దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో కనీసం వైద్యులు ఉండడం లేదంటూ తీవ్రమైన విమర్శలు విల్లువెత్తున్నాయి. విధులు నిర్వహించాల్సిన వైద్యులు ఏకంగా ప్రైవేటు బాట పట్టి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తీవ్రంగా మండిపడుతున్నారు. స్థానికంగా ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాల్సిన రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్లు కేవలం నామమాత్రపు విధులతో రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. వారిని పర్యవేక్షించాల్సిన అధికారులు కూడా ఏమీ చెప్పకపోవడంతో ఆసుపత్రి వ్యవహారం రొస్టు పట్టిందని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా కేంద్రానికి సంబంధించిన రాష్ట్రమంత్రి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పై ప్రత్యేక నిఘా పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని రోగులు వారి సహాయకులు కోరుతున్నారు.



ఈ చిత్రంలో కనిపిస్తున్న మహిళ పేరు ఆది లక్ష్మమ్మ. ఈమెది శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లాలోని కదిరి నియోజకవర్గం తలుపుల మండల కేంద్రం. ఈమె భర్త ఆంజనేయులు గత నెల 24వ తేదీన మోనోక్రోటోఫాస్ తాగి ఆత్మహత్యాయత్నా నికి పాల్పడి, గత నెల 30వ తేదీన ఉదయం మృతి చెందాడు. అతనికి మెరుగైన వైద్య సేవలను అందిస్తామని చెప్పి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ సత్యసాయి జిల్లాలో ఉన్న ఓ మండల కేంద్రానికి చెందిన కుటుంబం. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఏఎంసి అత్యవసర వైద్య విభాగంలో కనీసం ఏసీలు పనిచేయడం కాదు కదా ఫ్యాన్ కూడా లేకపోవడంతో వారు తమ సొంత నిధులు 1300 కొనుగోలు చేసి అతను వైద్యం చేయించుకున్నన్ని రోజులు దానిని వాడుకున్నారు. సదరు రోగి తనకు శ్వాస అందడం లేదని వేడితో చనిపోతున్నానని చెప్పిన కనికరం లేని వైద్యులు కనీసం పట్టించుకోలేదు. తీరా చనిపోయిన తర్వాత తాము కొనుగోలు చేసిన ఫ్యాన్ ను తిరిగి తమ ఇంటికి తీసుకెళ్తున్న దృశ్యం అందరినీ కలచివేసింది. ఇలాంటి సంఘటనలు రోజువారిగా చోటు చేసుకుంటున్న అధికారం యంత్రాంగంలో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు.

# పంచాయతీకి పన్ను కట్టాలని కలెక్టర్‌కు వినతి

## - గత 15 ఏళ్లుగా పన్ను కట్టకుండా యాపిల్ కర్మాగారం నిర్వాహకం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:హీరేహాళ్ గ్రామ పంచాయలో ఉన్న యాపిల్ కర్మాగారం యాజమాన్యం గ్రామ పంచాయతీకి గత 2010 సంవత్సరం నుండి 202 5 ఎలాంటి పన్ను కట్టలేదు అని సర్పంచ్ లక్ష్మి, ఉప సర్పంచ్ కరడి మల్లికార్జున సోమవారం కలెక్టర్ వినోద్ కుమార్ కు వినతి పత్రం అందించారు. పదిహేను సంవత్సరాల నుండి సుమారు 2.2502581 రెండు కోట్ల 25 లక్షలు రెండువేల ఐదువందల రూపాయలు పంచాయితీ బకాయిలు కట్టాలని కోరారు. దీనికి సంబంధించిన న జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస్ యాదవ్ కు విచారణ చేయాలని కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశించినట్లు సర్పంచ్ లక్ష్మి, ఉప సర్పంచ్ కరిడి మల్లికార్జున ఒక ప్రకటనలో తెలిపారు.

# వైభవంగా ఉచిత వివాహాలు..



మడకశిర మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలో గల నీలకం ఠాపురం గ్రామంలో మాజీమంత్రి సిడబ్ల్యుసి సభ్యులు,ఎన్,రఘువీరారెడ్డి. కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ నంజవదూత స్వామి ఆశీస్సులతో ప్రతి ఏటా నిర్వహించే ఉచిత సామూహిక వివాహాల్లో పెళ్లి పీటలెక్కి18 కొత్త జంటలు నూతన జీవితాన్ని పంచుకున్నాయి.ఈ నూతన వధూవరులకు వివాహానికి సంబంధించిన సామాగ్రి నూతన వస్త్రాలు, తాళిబొట్టు,కాలిమెట్లు,ఇతర సామాగ్రిని అందజేసి వధూవరులను ఆశీర్వదించారు .అనంతరం నూతన వధూవరులకు వివాహాలకు విచ్చేసిన కుటుంబ సభ్యులకు బంధువులకు గ్రామ ప్రజలకు స్వయాన రఘువీరారెడ్డి,కుటుంబ సభ్యులతో కలిసి విందు భోజనాలు వడ్డించడం జరిగినది. వైభవంగా నిర్వహించిన ఉచిత సామూహిక వివాహాలకు నియోజకవర్గంలోని ప్రజలు తదితరులు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగినది.

# ఆరోగ్యకరమైన జీవితం... ఆశాజనక భవిష్యత్తుకు నాంది



రాయదుర్గం, మేజర్ న్యూస్ : ఆరోగ్యవంతమైన జీవితంతో ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని వైద్యాధికారి డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా బం బం స్వామి లేఅవుట్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ ఆనందానికి, సంతోషానికి ఆరోగ్యమే కొలమానం అని చెప్పారు. దీర్ఘకాల రోగాలకు సీరియస్ కేసులను పట్నంలోని ఏరియా హాస్పిటల్ కు తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యశ్వంత్ రాజ్ ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# దాతల సహాయంతో అన్నదానం



పుట్లూరు,మేజర్ న్యూస్ :పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాల యం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 77 వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు.అన్ని దానాలక న్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు.పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్ .ఓబులేసు,యం.వి సుబ్బయ్య,మంగపట్నం నారాయణమ్మ,చిన్న నాగన్న, బిజేపి పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన వసంత నవరాత్రులు..

## - అనంతేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : వసంత నవరాత్రులు ఘనంగా ముగిశాయి. అనంతపురం బెంగళూరు రోడ్లోని శ్రీ శివ బాలయోగి స్వామి మహారాజ్ ఆశ్రమంలో వసంత నవరాత్రులు పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి రోజు సోమవారం సాయంత్రం ఐదు గంటలకు అమ్మవారి పల్లకి సేవ, 33 రకాల పుష్పాలతో భక్తుల స్వస్థములతో పుష్పాభిషేకం, సారె సమర్పించారు. మహా మంగళహారతి అనంతరం అన్న ప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్నాతకోత్సవ ఏర్పాట్లపై విసి సమీక్ష సమావేశం..

## - అధికారులకు పలు సూచనలు చేసిన ఉపకులపతి ఆచార్య సుదర్శన్ రావు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురము ఉపకులపతి కాన్ఫ రెన్స్ హాలు లో వీసీ ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య విశ్వవిద్యాలయ అధికారులతో కలసి 14 వ స్నాతకోత్సవము ఏర్పాట్ల పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ 14 వివిధ కమిటీలను ఏర్పాటు చేశామని, 14 వ స్నాతకోత్సవము నిర్వహించుటకు కావలసిన ఏర్పాట్లను, తీసుకోవలసిన జాగ్రత్తలను అధికారులతో చర్చించారు. మే 9 లేదా 17వ తేదీ జరుపుకువడానికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ కులపతి ఎస్. అబ్దుల్ నజీర్ అనుమతి ఇచ్చారని, 14 వ స్నాతకోత్సవానికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్, కులపతి ఎస్. అబ్దుల్ నజీర్ హాజరవుతున్నారని తెలిపారు. స్నాతకోత్సవముకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా స్నాతకోత్సవమును అందరు కలిసి దిగ్విజయంగా నిర్వహించుటకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, యూనివర్సిటీ డైరెక్టర్లు ఆచార్య ఎస్.వి. సత్యనారాయణ, ఆచార్య పి.ఆర్. భానుమూర్తి, ఆచార్య వైశాలి ఘోర్పడే, ఆచార్య నాగ ప్రసాద్, ఆచార్య శోభ బిందు, ఆచార్య పద్మ సువర్ణ,ఆచార్య జి. ప్రశాంతి, ఆచార్య కిరణ్మయి, ఆచార్య వి.బి. చిత్ర, ఆచార్య సురేష్ బాబు, ఆచార్య దుర్గా ప్రసాద్, ఓ టీ పి ఆర్ ఐ డైరెక్టర్ ఆచార్య సుబ్బారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ పి. చెన్నారెడ్డి, డాక్టర్ అరుణ మస్తాని పాల్గొన్నారు.

# మొబైల్ మెడికేర్ మిషన్ ఆసియాలోనే తొలిసారి ప్రత్యేకమైన సేవ



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గం లోని బత్తలపల్లి మండలంలో హాస్పిటల్ ఆన్ వీల్స్ అనే వైద్య శిబిరాన్ని ఎంపీ. పార్థసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గంలో ఇటువంటి వైద్యశిబిరాలు నిర్వహించడం ప్రజలకు ఎంతో ఉపయోగముతో పాటు చక్కటి ఆరోగ్యాన్ని కూడా చేకూరుతాయని తెలిపారు. ఇది ఆసియాలోనే తొలిసారిగా అందించబడుతున్న ప్రత్యేకమైన సేవ అని తెలిపారు. ఈ శిబిరంలో ప్రత్యేక వైద్య సేవలు ఆధునిక నిర్ధారణ పరికరాలతో అందించడం శుభదాయకం అన్నారు. నిపుణుల వైద్య బృందాల ద్వారా ఉచిత వైద్య పరీక్షలు ఓపిడి, ఎక్సిరే సేవలు, లాబరేటరీ పరీక్షలు, సాధారణతో పాటు కంటి స్క్రీనింగులు, ముక్కు, నాడి, ఎన్సీడీ స్క్రీనింగ్ కూడా అందించడం జరిగిందన్నారు. కార్పొరేట్ హాస్పిటల్ కు దీటుగా ఈ శిబిరాలు నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు. అనంతరం మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోనే వైద్య శాఖలో పెను మార్పులను తీసుకొని వచ్చేందుకు నాటి ఎన్డీఏ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. మంగళవారం తాడిమర్రి మండలంలో శిబిరం కు మంత్రి హాజరవుతారని తెలిపారు. నేడు ప్రజలు తమ ఆరోగ్య విషయంలో కార్పొరేట్ హాస్పిటల్కు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన సేవలు అందించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని తెలిపారు. ఆరోగ్యశాఖ మంత్రి తరఫున వైద్యులకు ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో, డిప్యూటీ డిఎంహెచ్వో, మెడికల్ కోఆర్డినేటర్ ప్రదీప్, దయాకర్, బిజెపి మండల అధ్యక్షులు ఆకులేటి భాస్కర, టిడిపి మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మహేష్, తాళ్లూరు సతీష్ చౌదరి, బిజెపి మాజీ కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప, రామచంద్ర, కావేటి మల్లికార్జున, నెట్టం రమణ, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు మరియు వివిధ విభాగాల వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, ఎన్డీఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా కోదండ రాముని బ్రహ్మ రథోత్సవం

## - పూజా కార్యక్రమంలో పాల్గొన్న హిందూపురం, అనంతపురం ఎంపీలు



చిలమత్తూరు,.మేజర్ న్యూస్: మండల పరిధిలోని కోడూరు లో కోదండ రాముని బ్రహ్మ రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. సర్పంచ్ మురళి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూపురం ఎంపీ పార్థసారథి, అనంతపురం ఎంపీ అంభికా లక్ష్మీ నారాయణ, హిందూపురం శాసనసభ్యులు సహాయ కార్యదర్శి వీరయ్య, పెద్దలు దేమ కేతేపల్లి అంజినప్ప, మున్సిపల్ చైర్ పర్సన్ డి.ఇ రమేష్, మండల కన్వీనర్ రంగారెడ్డి , ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ ,వాల్మీకి బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దేవనహల్లి ఆనంద్, జిల్లా అధ్యక్షులు అంజినప్ప , ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ నేపథ్యం లో అర్చకులు స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి అభి షేకాలు, అర్చనలు చేశారు. మంగళ వాయిద్యాలు నడుమ స్వామివారిని రథంపై ఆశీనులు కాగా.. జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ రథాన్ని ముందుకు లాగారు. ఈ కార్య క్రమంలో భక్తులకు తీర్థప్రసాదాలు, అన్న దాన కార్యక్రమాలు నిర్వహించారు. టిడిపి నాయకులు నాగరాజు, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ , తిప్పారెడ్డి వెంకటలక్ష్మి, శ్రీదేవి, నందీశప్ప, మంగేష్, అశ్వర్థప్ప, అంజమ్మ, మాజీ సర్పంచ్ చెన్నమ, ఎస్సై మునీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా సిబ్బందితో అప్రమత్తం చేశారు. కోడూరు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

# రంగనాథునికి వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే జేసీ

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి మండల పరిధిలోని ఆలూరు కోన రంగనాయకులు స్వామి బ్రహ్మోత్సవాలు జెసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఎండోమెంట్ అధికారులు, బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు, ఆలయ సంప్రదాయాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే జెసి స్వామి వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆల అర్చకులు ఆయనకు స్వామివారి దర్శనం కల్పించి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం వేదం మంత్రోచ్చారణతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారులు, బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# జగన్ రాకుండా ఆపే దమ్ము ధైర్యం రెండూ ఉన్నాయి

**-కానీ మాకు చంద్రబాబు ఇలాంటి సంస్కృతి నేర్పలేదు**

**-రెచ్చగొట్టకుండా బాధిత కుటుంబానికి సాయం చేసి వెళ్లు**

**-జగన్ పర్యటనపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఘాటు వ్యాఖ్యలు**



**రామగిరి,మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డిని పాపిరెడ్డిపల్లికి రాకుండా అడ్డుకునే దమ్ము, ధైర్యం రెండు ఉన్నాయని.. మాలో ఉన్నది టిడిపి, చంద్రబాబు, పరిటాల బ్లడ్ అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఘాటు వ్యాఖ్యలు చేశారు. జగన్ మంగళవారం పాపిరెడ్డిపల్లికి రానున్న నేపథ్యంలో రామగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. జగన్ రెడ్డి ఎక్కిన హెలికాప్టర్ దిగకుండా వెనక్కి పంపే శక్తి మన వద్ద ఉందని.. అయితే మన నాయకుడు చంద్రబాబు అలాంటి సంస్కారం నేర్పలేదన్నారు. ఒక చావుని రాజకీయం చేసేందుకు జగన్ రెడ్డి వస్తున్నాడని... ఇదే అందరికీ అభ్యంతరమని అన్నారు. పాపిరెడ్డి పల్లి గ్రామంలో జరిగిన సంఘటన అనుకోకుండా జరిగిందని.. కానీ దీనిని పరిటాల కుటుంబం పై నెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. లింగమయ్య గతంలో తెలుగుదేశం పార్టీలో ఉండే వారని.. వారి పిల్లలకు మన వల్లనే ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. వాస్తవంగా మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, ప్రకాష్ రెడ్డిల మధ్య పోరు నడుస్తోందని... వారిద్దరే ఇక్కడికి జగన్ ను తీసుకొచ్చేందుకు పోటీ పడ్డారని అన్నారు. జగన్ పాపిరెడ్డిపల్లికి వచ్చి బాధిత కుటుంబాన్ని పరామర్శించి.. ఏదైనా సాయం చేసి పోవాలి కానీ.. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి ఇక్కడ ప్రజల మధ్య చిచ్చు పెట్టవద్దని సూచించారు. బీసీల మీద అంత ప్రేమ ఉంటే జగన్ రెడ్డి రాప్తాడు ఇన్చార్జిగా ఒక బీసీకి ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. జగన్ కు దమ్ము ధైర్యం ఉంటే మంగళవారం ఈ ప్రకటన చేయాలన్నారు. .జగన్ రెడ్డి వచ్చాక బాధిత కుటుంబాన్ని ఏ మేరకు ఆదుకుంటారో... ఇక్కడ బీసీలపై ఎంత ప్రేమ చూపిస్తారో తాము కూడా చూస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు. కార్యకర్తలు మాత్రం ఎవరు సంయమనం కోల్పోకుండా.. ఈ పర్యటనను పట్టించుకోవద్దని ఆమె సూచించారు

# ఆరోగ్య కరమైన ప్రారంభం -ఆశాజనక భవిష్యత్తు

**డి యం హెచ్ ఓ.డా ఈ బి దేవి**




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా ఈ బి దేవి జెండా ఊపి ప్రారంభించారు .ఈర్యాలీ వైద్య శాఖ కార్యాలయం నుండి తెలుగుతల్ల విగ్రహం వరకు కొనసాగి తిరిగి వైద్య కార్యాలయం ముందు కూడలిలో మానవహారం తో ముగిసింది . ఈ సందర్భంగా డి యం హెచ్ ఓ డా ఈ బి దేవి మాట్లాడుతూ ఈ సంత్సరం ""ఆరోగ్య కరమైన ప్రారంభం - ఆశాజనక భవిష్యత్తు ""అన్న నినాదము తో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య మరియు ఆరోగ్య శాఖ ద్వారా వైద్య సేవా కార్యక్రమాలు ముఖ్యంగ క్యాన్సర్ , టీ బి , కుష్టు , చెక్కర వ్యాధి , బి పి మొదలగు వ్యాధుల తో పాటు దోమలు ద్వారా వ్యాపించే వ్యాధులు నివారణ మరియు నిర్మూలన కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న దని తెలియజేశారు ,అలాగే మాత మరియు శిశు ఆరోగ్యం కోసం కూడా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నావని తెలిపారు ఈ క్రమంలో వైద్య మరియు ఆరోగ్య శాఖ లో పనిచేస్తున్న వైద్య సిబ్బంది అంకిత భావంతో పనిచేసి వైద్య సేవలు అందించాలని కోరారు . ఈ కార్యక్రమంలో యన్ సి డి ప్రోగ్రాం అధికారి డా నారాయణ స్వామి , జిల్లా మలేరియా అధికారి ఓబులు , డెమో త్యాగరాజ్ , ఆరోగ్య విద్యఅధికారి గంగాధర్ ,కార్యాలయ ఇతర సిబ్బంది ,ప్రభుత్వ నర్సింగ్ స్కూల్ మరియు కళాశాల సిబ్బంది,విద్యార్థినిలు సచివాలయం ఏయన్ యం లు ,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు .

# ఆశ్రమాలకు ఆదర్శంగా నిలిచిన ప్రైవేట్ కంపెనీ

**-రూ1 లక్షం30 వేలు విలువచేసే నిత్యావసర సరుకుల పంపిణీ**



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి మండల పరిధిలోని ఆవుల తిప్పాయపల్లి వద్ద ఉన్న రమణ మహర్షి ఆశ్రమం మరియు పప్పూరు రోడ్ లో ఉన్న సౌభాగ్య సింధు ఆశ్రమం లను సోమవారం ఇన్ ఫినిటీ ఫిన్ కార్ప్ సొల్యూషన్ ప్రై.లిమిటెడ్ కంపెనీ వారు సందర్శించారు. కంపెనీ ఎండి శ్రీ కాంత్ రావల్కర్ ఆదేశాల మేరకు రూ. 1 లక్ష 30 వేలు విలువైన బియ్యం ప్యాకెట్లు, పరుపులు, దుస్తులు,పుస్తకాలు ,చెప్పులు,పెన్నులు పంపిణీ చేసినట్లు కంపెనీ ఏరియా మేనేజర్ కృష్ణ మామిళ్ల తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు కంపెనీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఏరియా మేనేజర్ కృష్ణ మామిళ్ల మాట్లాడుతూ బాగా చదువుకుని మీరు కూడా ఇతరులకు సహాయం చేయాలని, బాగా చదువుకుని ఉన్న స్థానాల్లోకి వెళ్లాలని పిల్లలకు హితబోధ చేశారు.అనంతరం ఇస్కాన్ టెంపుల్ నుండి వచ్చిన గోపి దేవి దాశి పాల్గొని తమ ఆధ్యాత్మిక సందేశాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమం లో కంపెనీ ఉద్యోగులు భాస్కర్,ఈశ్వర్ రెడ్డి,బాబా ఫక్రుద్దీన్,హాజీవలి,కిరణ్ తదిత రులు పాల్గొన్నారు.

# అవమాన భారంతో రైతు ఆత్మహత్యాయత్నం



**నార్పల,మేజర్ న్యూస్ :** నార్పల మండలం మూగే తిమ్మాంపల్లి గ్రామానికి చెందిన వెంకట శివ అనే రైతుకు సంభందించిన 12 ఎకరాల వ్యవసాయ పొలంలోకి వెళ్లకుండా తిమ్మారెడ్డి, రాజ శేఖర్, బ్రాహ్మయ్య, కేశవ య్యలు దారి అడ్డగించి సోమవారం మూకుమ్మడిగా దాడి చేయడంతో వెంకట శివ గ్లైసిల్ గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయడం జరిగింది.రైతు అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో కుటుంబ సభ్యులు నార్పలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించారు.ఈ సందర్భంగా రైతు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ దాదాపు 8 నెలలుగా తమ పొలానికి వెళ్లకుండా అడ్డు కోవడం జరుగుతోందన్నారు. రెవెన్యూ అధికారులు దాదాపు 5 సార్లు కొలతలు వేసి,పోలీసుల సమక్షంలో హద్దు రాళ్లు నాటినప్పటికి వాటిని దౌర్జన్యంగా తొలగించారని తెలిపారు.వాటిని తొలగించొద్దని అడ్డు వెళ్లిన తన భర్త వెంకట శివ ను దారుణంగా కొట్టారని వెంకట శివ భార్య ఆవేదన వ్యక్తం చేసింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రికార్డుల ప్రకారం తమ పొలానికి దారి చూపించాలని బాధిత కుటుంబం ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయం కాస్తా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



## వార్డు, బూత్‌ల వారీగా

# టీడీపీ సభ్యత్వ కార్డులను అందజేయాలి

**ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం**



**ధర్మవరం మేజర్ న్యూస్:** టీడీపీ రాష్ట్ర కార్యాలయం నుంచి వచ్చిన టీడీపీ సభ్యత్వ కార్డులను వార్డు, బూత్ల వారీగా కార్యకర్తలకు, నాయకులకు అం దజేయాలని ఏపీసీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ కమతం కాటమయ్య సూచిం చారు. సోమవారం స్థానిక గాంధీనగర్ పార్టీ కార్యాలయంలో మంగళగిరి కార్యా లయం ను ంచి వచ్చిన టీడీపీ సభ్యత్వ కార్డు లను వార్డులు, బూత్ల వారీగా ఆయన అం దజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ కార్యాలయం నుంచి వచ్చిన సభ్యత్వకార్డులను సభ్యత్వం చేయించిన ప్రతీ కార్యకర్తకు అం దజేయాలన్నారు. అదే విధంగా సభ్యత్వకార్డు వల్ల కలిగే లాభాల గురించి కూడా వివరించారు. ఎవరైనా ప్రమాదవ శాత్తు చనిపోతే రూ.5 లక్షల ప్రమాద బీమాతో పాటు తదితర ఉపయోగాల గురించి ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధికార ప్రతినిధి, పట్టణ ప్రధాన కార్యదర్శి పురుషోత్తంగౌడ్, నాయకులు అంబటిసనత్, తోట నారాయణస్వామి, కత్తుల బాబ్జి, లోకేశ్, సీబీఎన్ రామకృష్ణ, బత్తలగంగాధర్ సబ్ జైల్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ స్పెషల్ డిఎస్సి నిర్వహించాలి

**రాష్ట్ర ప్రభుత్వానికి కోరిన "రూట"**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** 2001 సంవత్సరంలో సీఎం చంద్రబాబు నాయుడు గారు ఉర్దూ భాషాభివృద్ధి కోసం రోష్ని స్కీం ప్రారంభించి రూరల్, అర్బన్ మైనార్టీ పరిసర ప్రాంతాలలో దాదాపు 300 ఉర్దూ ప్రాథమిక పాఠశాలలు స్థాపించి, ప్రతి పాఠశాలకు రెండు ఉర్దూ ఎస్జీటీ పోస్టులు మంజూరు చేశారని రోష్ని స్కీం పునఃప్రారంభించి ముస్లిం మైనారిటీ ఏరియాలలో కనీసం 500 ఉర్దూ ప్రాథమిక పాఠశాలలు ప్రతి పాఠశాలకు రెండు ఉర్దూ ఎస్జిటి పోస్టులతో సహ ప్రారంభించాలని రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి కె. ఫైరోజ్ అహ్మద్ రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు.

# రెండవ రోజు కొనసాగిన 15వ జూనియర్ అంతర్ జిల్లాల హాకీ టోర్నీ



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణం లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో 15వ జూనియర్ అంతర్ జిల్లాల హాకీ టోర్నీ సోమవారం రెండవ రోజు కొనసాగింది. ప్రకాశం- అనంతపురం జట్లు తలపడగా 1-3 గోల్స్ తేడాతో అనం తపురంజట్టు విజయంసాదించింది. విశాఖపట్నం- ఏలురుజట్లు తలపడగా 8-1 గోల్స్ తేడాతో విశాఖపట్నం గెలుపొందగా,కడప- ఎన్టీఆర్ జట్లు తలపడగా 7-0గోల్స్ తేడాతో కడపజట్టు గెలుపొందింది. అన్నమయ్య- గుంటూరుజట్లు తలపడగా 6-1 గోల్స్ తేడాతో తలపడగా6-0గోల్స్ తేడాతో అన్నమయ్య, అనకాపల్లి, అనకాపల్లి-వెస్ట్ గోదావరిజట్లు ఏలూరు-శ్రీకాకుళంజట్లు తలపడగా0-2గోల్స్ తేడాతో శ్రీకాకుళంజట్టు, కాకినాడ-చిత్తూరు జట్లు తలపడగా 6-0గోల్స్ తేడాతో కాకినాడజట్టు, సత్యసాయి-బాపట్ల జట్లు తలపడగా 2-0గోల్స్ తేడాతో సత్యసాయిజట్టు, నంద్యాల- అనంతపురం జట్లు తలపడగా 0-5గోల్స్ తేడాతో అనంతపురం జట్టు విజయంసాదించినట్లు నిర్వాహకులు తెలి పారు. ఈ కార్యక్రమంలో హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు చాణుక్యరాజు, కోశాధికారిథామస్ పీటర్, సత్యసాయిజిల్లా ప్రధానకార్యదర్శి బంధనాథం సూర్యప్రకాశ్, జిల్లా ఉపాధ్యక్షులు గోరీప్రసాద్, ఉడుములరామచంద్ర, ఊకారాఘవేంద్ర, మహమ్మద్ అస్లాం , జిల్లా కోశాధికారి అంజన్న, జిల్లా జాయింట్ సెక్రటరీ అరవింద్ గౌడ్, జినేంద్రు, డైరెక్టర్లు మారుతిప్రసాద్, ఇర్షాద్, అమ నుద్దీన్,కిరణ్, కోచ్ హుస్సేన్ పాల్గొన్నారు

# సురక్ష వెహికల్ ద్వారా నేరాలపై అవగాహన



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు టూటౌన్, ట్రాఫిక్ పోలీసు ఆధ్వర్యంలో అవగాహనలు కల్పించారు. జిల్లాలో ప్రజలు నేరాల బారిన పడకుండా అప్రమత్తం చేయడానికి "సురక్ష" పేరున ఎల్ ఈ డి డిస్ప్లే బొలెరో వాహనాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించిన విషయం తెలిసిందే. సదరు వాహనాన్ని స్థానిక క్లాక్ టవర్ సెంటర్, జిల్లా సర్వజన ఆసుపత్రి సర్కిల్, హౌసింగ్ బోర్డు ప్రాంతాలలో సదరు వాహనాన్ని ఉంచి నేరాలపై ప్రొజెక్టర్ ద్వారా వీడియోలు చూయిస్తూ ప్రజల్ని అప్రమత్తం చేశారు. సి.ఐ లు శ్రీకాంత్, రఘు ప్రసాద్ ల ఆధ్వర్యంలో ...గుడ్ టచ్ %c% బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు( డిజిటల్ అరెస్టు, పార్ట్ టైం జాబ్ ఫ్రాడ్, ఫైల్ ఫ్రాడ్, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ )... రోడ్డు ప్రమాదాలు నియంత్రణ ( హెల్మెట్ / సీట్ బెల్టు ధరించడం, తదితర రోడ్డు భద్రతా నియమాల పాటింపు) ...గంజాయి, మాదక ద్రవ్యాలు, అనర్థాలపై అవగాహన చేశారు.

## పరిశ్రమలకు మా భూములు తీసుకోవద్దు అంటూ రైతుల ధర్నా



అగలి మేజర్ న్యూస్ : పరిశ్రమల ఏర్పాటు కు తమ భూములు ఇవ్వబోమని హెచ్ డి హళ్లి గ్రామపంచాయతీల రైతులు సోమ వారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు.ఇటీవల కలెక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు భూములు పరిశీలించారని ఎట్టి పరిస్థితిలోనూ తమ భూములు ఇవ్వమని నిరసిస్తూ సోమవారం రైతులు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టి తహసీల్దార్ సుబ్బారావు కు వినతిపత్రం సమర్పించారు, తమకు అరకొరగా ఉన్న భూములను ప్రభుత్వం పరిశ్రమలకు తీసుకొంటే తాము ఎలా బత కాలని ఆవేదన వ్యక్తం చేశారు. ౧ఈ భూ ములు తప్ప మరి ఎక్కడ మాకు భూములు లేవని చాలా పేదరికం తో ఉన్నా తమను ప్రభుత్వం గుర్తించాలని అధికారులు తగు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తాహసిల్దార్ మీ సమస్యను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళు ్తానని హామీ ఇచ్చారు, దీంతో రైతుల శాంతించి ధర్నా కార్యక్రమాన్ని విరమించారు,

## రైతు పొలాల సందర్శన



కదిరి టౌన్, మేజర్ న్యూస్: ఉత్తమ వ్యవసాయ యాజమాన్య పద్ధతులు (జి ఏ పి) కోసం చౌడేశ్వరి ఎఫ్ ఎసి లిమిటెడ్ ద్వారా ఏపీ ఎస్ ఓ పి ఎ సి నమోదు చేయబడిన కదిరి డివిజన్ కు సంబంధించి 30 మంది రైతుల పొలాలను సోమవారం గుంటూరు ఏపీ ఎస్ఓపిఏసి ఇన్స్పెక్టర్ రవి, ఎవాల్యూటర్ వెంకటేష్, సత్య సాయి జిల్లా ఏడిఏ సనావుల్లా, కదిరి ఏడిఏ సత్యనారాయణ పరిశీలించడం జరిగింది. రసాయన ఎరువులు పురుగు మందులు కలిపి సిఫార్సు మేరకు మాత్రమే వాడాలని రైతులకు సూచించారు. విత్తన ధ్రువీకరణ ప్రాముఖ్యతను తెలియజేశారు. పురుగు మందుల అవశేషాలు పరీక్షల నిమిత్తం విత్తన నమూనాలను సేకరించి ల్యాబ్ కి పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో ఎఫ్ పి ఓ శ్రీనివాసరెడ్డి, నల్లచెరువు ఏవో భారతి, ఏఈఓ లలిత ఎంపీఈవో విమల, విఏఏ లు సిబ్బంది పాల్గొన్నారు.

## ధోబి ఘాట్ ఏర్పాటు చేయాలని వినతి



కదిరి, మేజర్ న్యూస్: మున్సిపల్ పరిధిలోని కుటాగుళ్ల గ్రామం నందు 20 రజక కుటుంబాల వారు వృత్తి పై ఆధారపడి జీవనం సాగిస్తున్నామని, తమకు గ్రామ సమీపంలో ధోబి ఘాట్ ఏర్పాటు చేయాలని సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తాసిల్దార్ మురళీకృష్ణ, ఎంపీడీవో పోలప్పలకు వినతి పత్రం అందజేశారు. గతంలో రైతుల బోరుబావులు, చెరువుల్లో ఉన్న నీటితో వృత్తిని కొనసాగించేవారు మని ప్రస్తుతం చెరువులలో నీరు కలుషితం అవడం, బావుల వద్దకు రైతులు రానివ్వక పోవడంతో వృత్తిని కొనసాగించాలంటే తీవ్ర ఇబ్బందిగా ఉందని తమకు ఏర్పాటు చేయడంతో పాటు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విన్నవించినట్టు పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా అధ్య క్షుడు బాపనపల్లి శ్రీనివాసులు, గంగన్న, నారాయణ, శివ శంకర్, వెంకటేష్, శివన్న, గంగరాజు, శంకర, ఆదినారాయణ, రమణప్ప తదితరులు ఉన్నారు.

## రత్నగిరి ఆంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం..



రొళ్ల మెజర్ న్యూస్:రొళ్ల మండల పరిధిలో ప్రసిద్ధిగాంచిన అతి పురాతన కట్టడాల్లో ఒకటైన చరిత్ర కలిగిన ఆధ్యాత్మిక పర్యాటక క్షేత్రలో ఒకటైన రత్నగిరి కోట వెలుపల వెలసిన వీరాంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఆంజనేయ స్వామికి అలంకరణతో ప్రత్యేక పూజ నిర్వహించి అనంతరం సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు ఈ సీతారాముల కళ్యాణానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు అక్కడికి విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ ప్రసాదం అన్నదాన వినియోగ కార్యక్రమం నిర్వహించారు.

## 17 వరకు తాగునీరు సరఫరా నిలిపివేత

కదిరి, మేజర్ న్యూస్ : చిత్రావతి రిజర్వాయర్ నుంచి కదిరి పట్టణానికి సరఫరా అవుతున్న తాగునీటిని పది రోజులపాటు నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ దొరిగల్లు పంప్ హౌస్ నందు గల రెండు మోటార్లలో ఒక మోటార్ మరమ్మత్తుకు చేరుకుందని, మరమ్మతు చేయడానికి దాదాపు పది రోజులు సమయం పడుతుందని నేటి నుంచి ఈ నెల 17వ తేదీ వరకు నీటి సరఫరా ఉండ దని కమిషనర్ తెలిపారు. పట్టణవాసులు సహకరించి నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు.

# హత్య కేసులో నిందితులు 48 గంటల్లో అరెస్టు

## – పాపిరెడ్డి పల్లి గ్రామంలో కొనసాగుతున్న పోలీస్ పికెట్స్



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలంలోని పాపిరెడ్డి పల్లి గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు కొనసాగిస్తున్నారు. గత వారంలో రెండు కుటుంబాల మధ్య జరిగిన గొడవ, ఇందులో లింగమయ్య అనే వ్యక్తి (వైసీపీ కార్యకర్త )మృతి చెందారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ వి..రత్న ఈ కేసును వేగవంతం చేయాలని ఆదేశించారు నిష్పక్షపాతంగా వ్యవహరించి ఈ హత్య కేసులో పోలీసులు సత్వరమే ముద్దాయిలను 48 గంటలలోపే అరెస్ట్ చేసి రిమాండకు పంపడం జరిగింది అనంతరం పాపిరెడ్డి పల్లి గ్రామం తో పాటు రామగిరి మండలంలో ఎలాంటి గొడవలు జరగకుండా పూర్తిగా శాంతిభద్రతలు పర్యవేక్షించారు. జిల్లా ఎస్పీ స్పెషల్ పార్టీ పోలీసులు , పికెట్స్ ఏర్పాటు చేయడంతో పాటు గ్రామస్తులతో మాట్లాడి ఎలాంటి సంఘటనలు పునరావతం కాకుండా పూర్తిగా శాంతిభద్రతలు అదుపులోకి తీసుకురావడం జరిగింది. మంగళవారం పర్యటనలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాపిరెడ్డిపల్లి గ్రామంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించడానికి వస్తున్న సందర్భంగా ఎలాంటి సమస్యలు తలెత్తిన పోలీస్ శాఖ పరంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందిని పోలీసు వారు విజ్ఞప్తి చేశారు. పాపిరెడ్డిపల్లి గ్రామం చిన్న గ్రామం ఇరుకైన రోడ్లు ఉండడంతో ఎక్కువ సంఖ్యల్లో ప్రజలు రావడానికి వీలుకాని పరిస్థితి దీన్ని దృష్టిలో ఉంచుకొని పార్టీ నాయకులు పోలీసు వారు సూచనలు మేరకు నడుచుకోవాలని, మాజీ ముఖ్యమంత్రి తోపాటు నిర్దేశించిన నాయకులు మాత్రమే గ్రామ సందర్శన చేయవలసి ఉంటుందని విజ్ఞప్తి చేశారు. శాంతి భద్రతలకు ఏమాత్రం కూడా విఘాతం కలిగించరాదని అలా ఎవరైనా ప్రవర్తిస్తే పోలీస్ వారు చట్టపరంగా వ్యవహరిస్తారు. కావున ప్రతి ఒక్కరూ పోలీస్ నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు వారి విజ్ఞప్తిని ప్రతి ఒక్కరు గమనించి పోలీసులకు సహకరించాల్సి ఉంది.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని బీడు పల్లి ఉన్న త పాఠశాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు హాజరైన ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు పట్టిని పరిశీలించారు.విద్యార్థులు పాఠశాలకు సక్రమంగా హాజరయ్యేలా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరూ మంచి ఫలితాలు వచ్చేలా బోధన ఉండాలని తెలిపారు.అనంతరం పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై అక్కడ ఉన్న ప్రధాన ఉపాధ్యాయులతో అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలున్న నా దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద,జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి ఫిరోజ్ బేగం, ప్రభుత్వ వైద్యులు ,పట్టణ టిడిపి కన్వీనర్ రామాంజనేయులు అంబులెన్స్ రమేష్ సామకోటి ఆదినారాయణ ,ఉమాపతి యాదవ్ ,శుభచంద్ర, కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేద్దాం

### – వైయస్సార్సీపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప.



మడకశిర మేజర్ న్యూస్: రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కురువ లింగమయ్య ను ఇటీవలే కొంత మంది వ్యక్తుల చేతిలో హత్యకు గురయ్యాడని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి కురువ లింగమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించడానికి రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి గ్రామానికి నేడు విచ్చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వైయస్సార్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలియజేశారు.

## మాజీ ఎమ్మెల్యే కాపు దాతృత్వం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని హెుస గుడ్డం గ్రామంలో ఆంజనేయస్వామి నూతన రథోత్సవానికి తన వంతు సాయ సహకారంగా రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే, మాజీ విప్ కాపు రామచంద్రారెడ్డి రూ. 25000 ఆలయ కమిటీ సభ్యులకు సోమవారం నగదు అందించారు. ఈ సందర్భంగా కాపును ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. అంతేకాకుండా రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా గత 20 సంవత్సరాలుగా ఎన్నో విగ్రహాలకు, దేవాలయాలకు సహాయ సహకారాలు అందిస్తూ, సేవా దాతృత్వం కలిగిన వ్యక్తిగా కాపు రామచంద్రారెడ్డి సేవలను ప్రజలు హర్షిస్తున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆంజనేయ స్వామి కృపా కటాక్షాలు కాపుపై ఉండాలని సభ్యులు కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు హెచ్ కె హనుమంత్ రెడ్డి, వన్నరు స్వామి, గాది లింగ, శివలింగ తదితరులు పాల్గొన్నారు.

## రథోత్సవంలో పాల్గొన్న అతిథులకు సన్మానించిన జనసైనికులు

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండలం కోడూరు తోపులో వెలసిన శ్రీ కోదండ రామస్వామి రథోత్సవం కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న హిందూపురం ఎంపీ బికే పార్థసారథి, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య ,బాలాజీ, ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ఏవి రమణ హాజరు కాగా.. జనసేన పార్టీ నాయకులు పూల మాలలు, దుశ్శాలువలతో సన్మానించారు. అలాగే మండల అధికారులు, రూరల్ సీఐ జనార్ధన్, ఎస్ ఐ మునీర్ అహ్మద్, ఎంపీడీవో రమణమూర్తి లను సైతం జన సైనికులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిలమ త్తూరు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు పనులను

# పరిశీలించిన మంత్రి పయ్యావుల కేశవ్

**– చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కాలువ వెడల్పు పనులకు రూ.3,800 కోట్లు కేటాయింపు**

**– 3,800 క్యూసెక్కుల నీరు తీసుకురావడమే ప్రధాన లక్ష్యం**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు పనులకు రూ.3,800 కోట్లు మంజూరు చేసిందని, గత వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో కాలువ వెంబడి కనీసం తట్టెడు మట్టి వేసిన పాపాన పోలేదని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. సోమవారం మండలం లోని చిన్న ముష్టూర్ వద్ద హంద్రీనీవా కాలువ నుంచి రాగులపాడు రోడ్డు వరకు 35వ ప్యాకేజీ కింద చేపట్టిన ప్రధాన కాలువ వెడల్పు పనులను ఆర్థిక మంత్రి కేశవ్ సంబంధిత అధికారులు, పార్టీ నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి కేశవ్ విలేకరులతో మాట్లాడారు. హంద్రీనీవా కాలువ విస్తరణ చేయాలన్న దృష్టితో గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు 40 శాతం పనులు పూర్తి చేసినట్లు గుర్తు చేశారు. గత ఐదేళ్లలో ముఖ్యమంత్రి జగన్ సాగునీటి కాలువలను పట్టించుకోలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు తర్వాత అంతటి ప్రాధాన్యత హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు పనులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. కాలువ వెడల్పు పనులకు రూ.3,800 కోట్లు కేటాయించడమే కాకుండా, బడ్జెట్ కేటాయింపుల రోజునే పనులు ప్రారంభించిన చరిత్ర కూటమి ప్రభుత్వానిదేనని చెప్పారు. అనంత జిల్లాలో 82 కిలోమీటర్ల కాలువలో 12 కిలోమీటర్ల పనులను ఇప్పటికే పూర్తి చేసినట్లు గుర్తు చేశారు. ఈ ఏడాది జూన్ 10వ తేదీ లోపు హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేయాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. గత ఐదేళ్ల వైకాపాలనలో కనీసం కాలువపై కంప చెట్లు తొలగించలేదని, ప్రస్తుతం పనులు శరవేగంగా జరుగుతున్నాయని, 20 ఏళ్లు జరిగిన పనిని 70 రోజుల్లో పూర్తి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత ముఖ్యమంత్రి జగన్ గతంలో ఉరవకొండ కి వచ్చి దీక్ష చేసి మూడు నెలల్లో హంద్రీనీవా కాలువ పనులు ప్రారంభిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక మరిచిపోయినట్టు ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పనుల పర్యవేక్షణకు వస్తారని మంత్రి కేశవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో జరగని లైనింగ్ పనులపై కొందరు నేతలు ఆందోళనలు చేయడం విడ్డూరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జనం కోసమే సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

### వైభవంగా సీతారాముల వసంతోత్సవం,

# పట్టాభిషేక మహోత్సవం

**– మహిళలకు స్వామివారి అక్షింతలు, ముత్యాలు పంపిణీ**



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : శ్రీ రామనవమి సందర్భంగా రెండో రోజు ముదిరెడ్డిపల్లిలో శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవస్థానం నందు, శ్రీ సీతారాముల స్వామి వారికి వసంతోత్సవము, పట్టాభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మహా మంగళహారతి తీర్థప్రసాద వినియోగము లతో పాటు స్వామివారి అక్షింతలు ముత్యాలను దాదాపు 2 వేల మంది మహిళలకు ఆలయ అభివృద్ధి కమిటీ వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు కౌన్సిలర్ మద్దన జయరాములు, అధ్యక్షులు పల్లా లక్ష్మి కుమార్ (స్వామి) ఆలయ ధర్మకర్త చింతా గోపాల్, ఉపాధ్యక్షులు ఎస్ మంజునాథ్, పల్లా చంద్రమోహన్, సెక్రటరీ డిసీ రఘు, ఎం శ్రీధర్ బాబు, జాయింట్ సెక్రెటరీలు పామి శెట్టి రంగా, ట్రెజరర్ చింత రామాంజనేయులు, మరియు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, డైరెక్టర్స్, పెద్ద ఎత్తున భక్తాదులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.



## ప్రజల పిటీషన్లకు పరిష్కారం చూపండి : ఎస్పీ

అనంతపురం క్రైం మేజర్ న్యూస్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన పిటీషన్లకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సల్ సిస్టం ) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ... ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## మద్దతు ధరకు రాగులు కొనుగోలు



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలో రబీ సీజన్ నందు రాగి పంటను సాగు చేసిన రైతులు వద్ద నుండి పౌర సరఫరాల సంస్థ ద్వారా కనీస మద్దతు ధర అనగా క్వింటాలకు రూ.4290/- (అక్షరాలా నాలుగు వేల రెండు వందల తొంభై రూపాయాలు) మద్దతు ధరను చెల్లించి రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. రైతు సేవా కేంద్రాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేస్తామన్నారు.ఈ రబీ సీజన్ లో రాగి పంటను ఈ క్రాప్ లో నమోదు చేసుకుని ప్రభుత్వానికి పంటను అమ్మదలుచుకున్న రైతులు గ్రామ వ్యవసాయ సహాయకుడిని సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. పౌర సరఫరాల సంస్థ ద్వారా రైతులకు గోనె సంచులు, లోడింగ్ చార్జీలు మరియు రవాణా చార్జీలు కూడా ప్రభుత్వమే భరిస్తుంది. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకొని తక్కువ ధరకు రాగి పంటను అమ్మి నష్టపోకుండా కనీస మద్దతు ధరను పొందవలెనని జాయింట్ కలెక్టర్ తెలిపారు.

## విధులకు హాజరుకాని సిబ్బందికి మేమోలు జారీ చేయండి..

### అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం..



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: పుట్టపర్తిలోని గ్రామ సచివా లయాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర ఆకస్మికంగా తనిఖీ చేశారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర సోమవారం ఉదయం 10 గంటలకు ఎనుములపల్లి సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. 10 గంటలు దాటినా సచివాలయానికి తాళం వేసి వుండడంతో ఎమ్మెల్యే పల్లె సింధూర మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద కు ఫోన్ చేసి ఆ సచివాలయం వద్దకు రప్పించుకున్నారు. ప్రభుత్వ విధులకు హాజరుకాని ముగ్గురు గ్రామ సచివాలయ ఉద్యోగులకు చార్జీ మెమో ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ ను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. ప్రభుత్వ పని దినాల్లో సక్రమంగా విధులకు హాజరై ప్రజలకు చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలన్నారు. గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను హాజరపట్టీ లో పరిశీలించారు. విధులకు హాజరైన వారికి హాజరు వేశారు. విధులకు హాజరు కాని వారికి ఛార్జ్ మెమో ఇవ్వాలని కమిషనర్ కు ఆదేశాలిస్తూ హాజరు పట్టిలో వారికి లీవ్ అని వ్రాశారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని 7,8 వార్డు ప్రాంతాల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర పర్యటించారు. స్థానిక ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలపై అధికారులు తక్షణం స్పందించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని కోరారు.

# 9వ తేదీ బెలుగుప్పలో ప్రజా దర్బార్

-ప్రజా సమస్యలు తీర్చుకోవడానికి
ప్రజా దర్బార్ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోండి
పాల్గొననున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా అధికారులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో 9వ తేదీ బుధవారం శ్రీ వాసవి కళ్యాణమండపంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ఆర్థిక మంత్రిపయ్యావుల కేశవ్, జిల్లా అధికారులు పాల్గొంటారని కావున మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టిడిపి నాయకులు సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఐదు సంవత్సరాల జగన్ పరిపాలన సక్రమంగా లేదని ఇది గమనించిన ప్రజలు చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర పరిపాలన అభివృద్ధి దిశగా ఉంటుందనికూటమి ప్రభుత్వానికి అత్యధిక మెజార్టీతో గెలుపొందించారని, గెలుపొందిన అనంతరము చెప్పిన విధంగా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నాడని, అలాగే అమరావతి, పోలవరం పనులు చేస్తూ డ్యామ్ లు, జలాశయాలను అభివృద్ధి చేస్తున్నాడన్నారు. ఇలాంటి ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నాడన్నారు, అలాగే జీడిపల్లి గ్రామస్తులు ఆర్అండ్ ఆర్ ప్యాకేజీ 7 సంవత్సరాల నుంచి అప్పుడిప్పుడు అంటూ వారికి డబ్బులు మంజూరు చేయకపోవడంతో ఆర్థిక మంత్రి కేశవ్ వచ్చిన తర్వాత 131 కోట్లు మంజూరు చేశాడని, 9వ తేదీ బుధవారం ఆర్థిక మంత్రి బెలుగుప్ప గ్రామంలో ప్రజా దర్బార్ కార్యక్రమానికి హాజరవుతాడని, ఈ కార్యక్రమంలో భాగంగా బెలుగుప్ప గ్రామం ఎస్సీ కాలనీలో రూ.17లక్షలతో సిసి రోడ్డు వేయడం జరిగిందని అది ప్రారంభోత్సవం చేస్తాడని, అలాగే నూతనంగా నిర్మించిన ప్రభుత్వ వైద్యశాలను ప్రారంభిస్తాడని, అనంతరం ప్రజా దర్బార్ లో పాల్గొంటారని ఈ కార్యక్రమం అయిన తర్వాత టిడిపి నాయకులు, కార్యకర్తల సమావేశం లో పాల్గొంటారని అన్నారు. అలాగే ఆర్థిక మంత్రి రాష్ట్రాన్ని ఒకవైపు మన నియోజకవర్గంను ఒకవైపు అభివృద్ధి బాటలో నడిచే విధంగా చర్యలు తీసుకుంటున్నాడని,బెలుగుప్ప గ్రామానికి నాబార్డు కింద కాలువపల్లి నుండి జీడిపల్లి క్రాస్ వరకు, ఆవులన్న రోడ్ కు రూ.2.05 కోట్లు మంజూరు చేశారని, అలాగే ఉపాధి హామీ పథకం కింద కోనాపురం నుంచి విరుపా పల్లి, బూదిగుమ్మ నుంచి రామసాగరం క్రాస్ వరకు రోడ్డు మంజూరు చేశారని, అలాగే మండలంలో ప్రతి రోడ్లను నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటున్నాడని, మేమే ప్రజల్లోకి బలంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను తీసుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తపరిచారు. ఏమైనా కూటమి ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలలో మండలం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షుడు పెద్ద తిప్పయ్య, ఎంపీపీ పెద్దన్న, సీనియర్ నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ, దుద్దేకుంట తిమ్మప్ప, సర్పంచ్ రాము నరిగన్న, రాధాకృష్ణ, సురేష్, వెంకటరామి రెడ్డి, తిప్పేస్వామి దేవప్ప, శ్రీ రాములు, నారాయణస్వామి, తిప్పేస్వామి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడుల నుండి కాపాడండి మహాప్రభో!!

ఈ దారిలో పోవాలంటేనే భయం భయం
చికెన్ వ్యర్థ పదార్థాలు పారవేయడం వలనే ఈ దాడులు
పట్టించుకోని అధికారులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రం ఉరవకొండ రోడ్డులో కూసంత దూరంలో చెరువుగట్టు దగ్గర సర్కిల్ నందు ప్రతిరోజు కనేకల్ నుండి కలేకుర్తికి రచ్చ మరీ గంగలాపురం ఆదిగానపల్లి బూదవర్తి తదితర గ్రామాలకు ప్రతిరోజు ప్రజలు వస్తూ పోతూ ఉంటారు. ఈ ప్రయాణికులకు సాయంత్రం 6 దాటింది అంటే చాలు పాదచారులు ద్విచక్ర వాహనదారులు కుక్కలు ఎక్కడ మీద పడి పీకుతాయోనని భయంగా భయంగా ప్రయాణం సాగిస్తున్నామని ప్రజలు తెలిపారు. ఈ సర్కిల్ నందే దాదాపు 30 నుంచి 50వరకు వీధి కుక్కలు రోడ్డుకు అడ్డంగా పనుకొని వచ్చి పోయే పాదాచారాలు వాహనదారులపై కుక్కలు విరుచుకుపడుతుంటాయి. గతంలో కూడా చాలామంది ప్రయాణికులు వాహనదారులు కుక్కలు వెంబడించడం వలన ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందకు పడి ఆస్పత్రి పాలయ్యారు. ఈ కూడలి నందు అయ్యప్ప స్వామి దేవాలయం మరియు శనీశ్వర స్వామి దేవాలయం ఆంజనేయ స్వామి దేవాలయము ఉన్నాయి వీటికి దగ్గరలోనే చికెన్ షాపు దారులు చికెన్ వ్యర్థపదార్థాలైనా ఈకలు పేగులు తదితర పదార్థాలు రోడ్డు పక్కనే పడేయడం వలన వీధు తినేందుకు కుక్కలు ఇక్కడే తిష్ట వేసి ఉంటాయి. చీకటి సమయంలో ద్విచక్ర వాహనదారులు వెంటబడి వెంబడిస్తూ ఉంటాయి. రాత్రి సమయాల్లో ఈ దారంటు రావాలంటేనే భయం భయంగా ఉంటుందని ప్రజలు తెలిపారు. ఇదే అయ్యప్ప స్వామి గుడి శనీశ్వర స్వామి గుడి పక్కన పందులకు నివాసంగా మారింది ప్రతిరోజు ఈ పందులు మండల కేంద్రంలోకి వచ్చి మూలిక కాలవలో ప్రజల మధ్యలో సావాసాలు చేస్తున్నాయి. వీటిని గురించి పంచాయతీ అధికారులకు ఊరికి దూరంగా పందులు నివాసాలను ఏర్పాటు చేయాలని పందులను ఊరిలోకి రాకుండా చూడాలని చెప్పిన పట్టించుకోవడం లేదు. దీనివలన దోమల వ్యాప్తి చెంది వివిధ రోగాలు బారిన పడుతున్నారు. ప్రజలు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చికెన్ అమకదారులను పిలిచి సమావేశం ఏర్పాటు చేసి చికెన్ వ్యర్థ పదార్థాలను సర్కిల్కు దూరంగా పడేసే విధంగా చర్యలు చేపట్టాలని, అలాగే దేవాలయాల దగ్గర ఉన్న పందుల నివాసాన్ని ఊరికి దూరంగా ఉండేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## నూతన రథం నిర్మాణంనకు రూ.57, 232/విరాళం



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలోని శ్రీ సంగమేశ్వరస్వామి నూతన రథం నిర్మాణానికి రూ. 57,232/- లు భారీ విరాళము శ్రీ సంగమేశ్వర స్వామి భక్తులు సోమవారం నాడు అందజేసినట్లు గ్రామ పెద్దలలో ఒకరైన కరణం నాగరాజు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కూడేరు గ్రామానికి చెందిన వడ్డే వన్నూరమ్మ, భర్త వడ్డే సుంకప్ప వారి కుటుంబీకులు వడ్డే నాగరాజు, వడ్డే హరి, సూరి, వెంకటేశులు, అరవిందు రూ.25,116/- లు విరాళాన్ని ఆలయ సన్నిధిలో స్థానిక గ్రామ పెద్దలకు అందజేశారు. అలాగే అంతరగంగ గ్రామానికి చెందిన కురుబ పొబ్బల కమలమ్మ, ఎర్రిస్వామి రూ.5000/- రూపాయలు విరాళాన్ని మరియు పసుపులేటి హరిప్రసాద్ రూ.2000/- వేల రూపాయలు, అలాగే కదిరెప్ప గారి ఓబులమ్మ, లింగప్ప వారు రూ.25,116/- రూపాయలు విరాళాలను నూతన రథం కమిటీ పెద్దలకు అందజేశారు. మొత్తము రూ.57,232/- లు అందించారు. విరాళాలు అందించిన భక్తులకు ఆలయ సన్నిధిలో శాలువాలు కప్పి పూలమాలతో సత్కరించి అభినందించారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు

- బైక్ ర్యాలీ, రక్త దాన కార్యక్రమం.
-రోగులకు పండ్లు పాలు, బ్రెడ్ లను పంపిణీ చేసిన తెదేపా నాయకులు.



**మడకశిర,మేజర్ న్యూస్:** తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి జన్మదిన వేడుక లను సోమవారం పట్టణంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. తొలుతగా వేడుకలలో భాగంగా పట్టణంలో ప్రసిద్ధి చెందిన మెట్టు బండ ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద తెదేపా నాయకులు స్వామి వారికి ఆలయ అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం నుండి భారీ బైక్ ర్యాలీతో నాయకులు ఎన్టీఆర్ సర్కిల్ వద్దకు చేరుకుని పెద్ద ఎత్తున టపాకాయలు పేల్చి, సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద కేక్ కట్ చేసి అక్కడికి వచ్చిన వారికి స్వీట్లను నాయకులు పంచిపెట్టారు. అనంతరం తెదేపా నాయకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించి , రక్తదాన శిబిరం కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లను వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జిల్లా లీకల్ సెల్ రాధాకృష్ణ సార్, క్లాస్ 1 కాంట్రాక్టర్ జయప్ప, జిల్లా మైనార్టీ సెల్ భక్తర్ సాబ్, కృప జిల్లా అధ్యక్షుడు గోవిందప్ప,మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు ఉమాశంకర్, రాజా, శ్రీనివాస్, బలరాం, రమేష్, హనుమంతు,నాగేంద్ర, విక్రం ట్రైలర్ ఈశ్వర్, సీనప్ప, వెంకట లక్ష్మమ్మ, సుధాకర్ నాయక్ ,క్లస్టర్ ఇంచార్జిలు నరేష్ కన్నా, నాగరాజు, నాగరాజు ,ప్రధాన కార్యదర్శిలు, రంగే గౌడ్, పుల్లయ్య, కాంట్రాక్టర్ అక్కంపల్లి బాబు,మీడియా కోఆర్డినేటర్ రవి, తెలుగు యువత తిమ్మరాజు, హాస్పిటల్ కమిటీ మెంబర్ మంజునాథ్ ,మారుతి రెడ్డి, రవీంద్రారెడ్డి, రఘురాం, జైపాల్, డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, యూనిట్, బూత్, ఇన్చార్జిలు, అన్ని అనుబంధ కమిటీ నాయకులు, పాల్గొన్నారు.



# పైడేటి సర్కిల్ నుండి హైవే వరకు యుద్ధప్రాతిపదికన రోడ్డు నిర్మించండి




**పరిగి మేజర్ న్యూస్:** పరిగి మండల కేంద్రం పైడేటి సర్కిల్ నుండి హైవే వరకు యుద్ధప్రాతిపదికన రోడ్డును నిర్మించచాలని సోషలిస్ట్ యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా (కమ్యూనిస్ట్ )పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తాహసిల్దార్ హాసీనా సుల్తానా కు వినతి పత్రం అందించారు.పరిగి మండల కేంద్రంలోని పైడేటి సర్కిల్ నుండి హైవేకు కలిసే రోడ్డు (రొద్దం వైపుగా వెళ్లే మార్గం )ను రోడ్డు వేయాలని ప్రజలతో 4 రోజులుగా సంతకాలు చేయించి పరిగి మండల తహసీల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పరిగి కార్యదర్శి రంగనాయకులు మాట్లాడుతూ ఈ రహదారి ఎంతో కాలంగా అధ్వాన్నంగా ఉందన్నారు.ఈ రోడ్డులో గతంలో ప్రమాదాలు జరిగాయన్నారు.అయినప్పటికీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టకపోగా కేవలం అతుకులు వేసి వదిలివేస్తున్నారని వాపోయారు. దీనితో కొద్ది కాలానికే రోడ్డు దెబ్బతింటూ వస్తోందని ఈ రహదారిలో నిరంతరం రైతులు, గార్మెంట్ కార్మికులు, విద్యార్థులు, ప్రజలు రాకపోకలు కొనసాగిస్తూ ఉన్నారని గుర్తు చేశారు.రోడ్డులో విపరీతమైన గుంతలు ఉండడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని రోడ్డు మధ్యలో నిరంతరం నీరు ప్రవహిస్తూ ఉండడంతో రోడ్డు దెబ్బతినడంతో పాటు ప్రమాదలకు కారణమవుతోందని పేర్కొన్నారు. మరోవైపు వర్షాకాలంలో మట్టితో కూడుకొని ఉండడం వల్ల మొత్తం బురదమయ్యి ప్రయాణం చేయడం అసాధ్యంగా ఉందన్నారు. ఈ రోడ్డును మరమ్మత్తులు చేయాలని పరిగి మండల ప్రజలు సంతకాలు చేసి కోరుతున్నారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఈ సమస్యను వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరిస్తామని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు కీర్తి,పూజిత, శంకరప్ప, సంజీవరాయప్ప,పరిగి మండల గ్రామస్తులు పాల్గొన్నారు.



## అకాల వర్షంతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : రైతుసంఘం

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల వ్యాప్తంగా అకాల వర్షంతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తరిమెల నాగరాజు, మండల కార్యదర్శి కొండారెడ్డి, అధ్యక్షుడు శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శింగనమల తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తహశీల్దార్ బ్రహ్మయ్య,ఏఓ అన్వేష్ కుమార్ లకు వారు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాలతో మండల వ్యాప్తంగా వరి, మామిడి, దానిమ్మ,నేరుడు, బొప్పాయి, మొక్కజొన్న, తదితర పంటలను రైతులు పూర్తిగా నష్టపోయారని తెలిపారు.పంటలు సాగు చేయడానికి ఎకరాకు 20వేల నుండి 50 వేల వరకు పెట్టుబడులు పెట్టారని తెలియజేశారు. పంట నమోదులో ఇన్సూరెన్స్ కంపెనీలకు ప్రీమియం చెల్లించారని వెంటనే వారు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి దెబ్బతిన్న పంటలకు పూర్తిగా నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ అధికారులు,సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి దెబ్బతిన్న పంటలను అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు సుంకన్న, ఆవుల రామాంజనేయులు, బాలరాజు, రుషింగప్ప,రమేష్ ,ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పనులు నాణ్యంగా చేయండి : ఎమ్మెల్యే



పుట్టపర్తి. మేజర్ న్యూస్: పనులు నాణ్యంగా చేపట్టాలని ఎమ్మెల్యే పల్లె సింధూర కాంట్రాక్టర్లకు సూచించారు. పుట్టపర్తి మున్సిపాలిటీలోని ఆర్టీసీ డిపో దగ్గర రూ.7 లక్షలతో మంజూరైన ప్లాట్ ఫాం పనులకు ఎమ్మెల్యే పల్లె సింధూర భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో పుట్టపర్తి మున్సిపాలిటీలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో పుట్టపర్తి మున్సిపాలిటీలో త్రాగు నీటి పరిష్కారానికి 130 కోట్లతో నిధులు మంజూరు అయ్యాయని ,త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. చిత్రావతి సుందరీకరణ పను లు చేపట్టి సుందర పట్టణంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. మున్సిపాలిటీకి అండర్ డ్రైనేజీ తీసుకొచ్చి పుట్టపర్తి లో పారిశుధ్య నిర్మూలనకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే పనిచేస్తామని పేర్కొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ

రాయదుర్గం, మేజర్ న్యూస్ : ప్రపంచ ఆరోగ్య దినోత్సవం దినోత్సవ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు ఐసీటీసీ విభాగం మరియు మాస్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ డా మెర్సీ న సుధ ఆధ్వర్యంలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మెర్సీ జ్ఞాన సుధ మాట్లాడుతూ గత దశాబ్దంలో భారతదేశ ఆరోగ్య రంగం ఆయుష్మాన్ భారత్ జాతీయ ఆరోగ్య మిస్సన్ వంటి కార్యక్రమాలు ద్వారా ఆరోగ్య సేవలను తీసుకువచ్చిందని ఇటీవల కాలంలో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిస్సన్ (ఏబీడీఎం) ద్వారా రోగులు ఆరోగ్య సంరక్షణ ద్వారా అనేక మౌలిక సదుపాయాలను అనుసంధించడానికి ఏకీకృత డిజిటల్ సర్వీస్ లను తీసుకువచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపర్ఇండెంట్ డా మెర్సీ న సుధ, ఐసిటీసీ కన్సిలర్ కృష్ణమూర్తి మరియు ల్యాబ్ టెక్నీషియన్ అల్తాఫ్ పి. యూ ప్రాజెక్ట్ మేనేజర్ నీలకంఠ, టీబీ ల్యాబ్ టెక్నిషియన్ ఎం కేజీ సురేష్ బాబు, టీబీ ట్రీట్మెంట్ సూపర్వైజర్ బి శ్రీకాంత్ నాయక్, కౌన్సిలర్ నాగరాజు మరియు సిబ్బంది ఏఎన్ఎంలు, మాస్ ఎడ్యుకేషన్ సిబ్బంది నాగమణి పీర్ ఎడ్యుకేటర్స్ ఆశా వర్కర్లు, వరప్రసాద్, ఎక్రే, డైలాసిస్ సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోండి..

### - ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర




పుట్టపర్తి. మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్యకరమైన జీవితం గడపాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర సూచించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సోమవారం పుట్టపర్తి మున్సిపాలిటీలో నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎనుములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ర్యాలీగా వెళ్లి గణేష్ సర్కిల్ లోవైద్యులు,ఆశా వర్కర్లతో కలిసి ప్రతి కుటుంబం ఆరోగ్యకరంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని,ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మారుస్తామని పేర్కొంటూ మానవహారం నిర్మించారు. ఎమ్మెల్యే తో పాటు జిల్లా వైద్యాధికారి ఫిరోజ్ బేగం,వైద్యులు,ఆశా వర్కర్లు,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయం అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వికసిత్ భారత్ ,ఆరోగ్య భారత్ లక్ష్యంతో పనిచేస్తున్నాయన్నారు. గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్యకరమైన సమస్యలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత వైద్య అధికారులు, సిబ్బంది పై ఉందన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా దేశంలోనే కాకుండా రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. తల్లి బిడ్డ సంరక్షణ కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న పౌష్టికాహారాన్ని అందించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కృషి చేయాలని కోరారు. గ్రామాల్లో ఆరోగ్య సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో మహిళలకు క్యాల్షియం, డి,సి విటమిన్ లోపం ఎక్కువగా ఉన్నట్లు కొన్ని నివేదికలు చెబుతున్నాయని, మంచి పౌష్టికాహారం తీసుకొంటే గర్భిణీ స్త్రీలు ఆరోగ్యకరంగా జన్మించే పిల్లలు ఎంతో ఆరోగ్యకరంగా ఉంటారని పేర్కొన్నారు. కరోనా సమయంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. గ్రామాల్లో క్యాన్సర్, క్షయ తదితర ఆరోగ్య సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించి ఆరోగ్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్యకరమైన జీవితం గడిపేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు.

### ప్రాథమిక పాఠశాలలో తనిఖీ చేసిన ఎమ్మెల్యే

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే పల్లె సింధూర ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు హాజరైన ఉపాధ్యాయులు సిబ్బంది హాజరు పట్టిని పరిశీలించారు.విద్యార్థులు పాఠశాలకు సక్రమంగా హాజరయ్యేలా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరూ మంచి ఫలితాలు వచ్చేలా బోధన ఉండాలని తెలిపారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై అక్కడ ఉన్న ప్రధాన ఉపాధ్యాయులతో అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## అనంతపురం మున్సిపల్ కమిషనర్‌కు వినతి

**అనంతపురం సిటీ మేజర్ న్యూస్ :** మున్నా నగర్ నందు స్థానిక 21వ డివిజన్ లో చాలా కాలం నుండి సంబంధించిన కాలువలు పూర్తిగా శిథిల వ్యవస్థకు చేరు కొన్నాయి వాటిలో మట్టి చెరుకుని కాలువ మొత్తం నిండడం వల్ల కాలువ లోని మురుగు నీరు బయటకి వచ్చి స్థానిక కాలనీ ప్రజలకు వాహనదారులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. దీనిపై నగర కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కచ్చితంగా పూడిక తీతలు చేపట్టాలని అదేవిధంగా త్వరలోనే కొత్త కాలువలను కూడా నిర్మించాలని మున్సిపల్ కమిషనర్ బాలస్వామి కి నేడు స్థానిక నాయకులు అందరూ కూడా కలిసి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శివకుమార్ ఎస్సీ సెల్ నగర కార్యదర్శి ఋషి టిడిపి వార్డు సభ్యులు వినోద్ జిలాన్ భాషలి తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్‌తో రైతు మృతి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన సంఘటన పుట్టపర్తి మండల పరిధిలోని రాచువారి పల్లి గ్రామంలో చోటుచేసు కుంది. బంధువులు గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు, గ్రామానికి చెందిన సంబారి ప్రసాద్ 46, గ్రామ సమీపంలో తన పొలంలో, కళింగరి ,దోస పంటలను సాగు చేస్తున్నాడు. రోజువారి పనిలో భాగంగా సోమవారం మధ్యాహ్నం నీటి తడులు అందించడానికి పొలం వద్దకు వెళ్లారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో విద్యుత్ నియంత్రికుల వద్దకు వెళ్లగా, ప్రధాన ఫీజు ఎగిరిపోవడంతో దానిని వేయడానికి ప్రయత్నించారు. అంతలో విద్యుత్తు సరఫరా జరిగి అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. అంతకుమునుపే తోట వద్దకు తన మిత్రులను రావాలని ఫోన్ ద్వారా సమాచారం చెప్పడంతో, ఈ మేరకు వారు పొలం వద్దకు చేరుకున్నారు. విగత జీవిగా పడి ఉన్న ప్రసాదం చూసి కుటుంబ సభ్యులు గ్రామస్తులకు విషయాన్ని తెలిపారు. ఇదే విషయాన్ని పోలీసులకు, విద్యుత్ శాఖ సిబ్బందికి తెలియజేశారు. సంఘటన స్థలానికి ఎఎస్ఐ ప్రసాద్ చేరుకొని మృతదేహాన్ని పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తమై తరలించారు. మృతునికి భార్య చంద్రకళ, కుమార్తెలు హర్షిత తేజస్వినిలు ఉన్నారు. కుటుంబంలోని పెద్దదిక్కు కోల్పోవడంతో మా కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నయీ, పుట్టపర్తి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు .

## వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త దీపిక

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో సోమవారం ఆర్ ఎం ఎస్ ఫంక్షన్ హాల్ నందు, మున్సిపాలిటీ వైసీపీ 7వ వార్డు ఇంచార్జ్ అయూబ్ భైగ్ సోదరుడి కుమారుడు ఎం సల్మాన్ భైగ్ వివాహ వేడుకల్లో హిందూపురం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త దీపికమ్మ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భైగ్ బ్రదర్స్ అల్లా ప్రకాష్ , రఫిక్, సలీం, షాజహాన్, అయూబ్, సాదిక్, ఆరీఫ్, వైఎస్ఆర్సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# 14న జై భీమ్ ర్యాలీని జయప్రదం చేయండి

## – ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ సి. తిరుపాలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 14న అనంతపురం నగరంలో ఎమ్మార్పీఎస్, ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జై భీమ్ ర్యాలీని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ సి. తిరుపాలు పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జై భీమ్ ర్యాలీ కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరుపాలు మాట్లాడుతూ

భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతిని దళితవాడల్లో, రిజర్వేషన్ వర్గాల ప్రతి కుటుంబంలో పండుగల జరుపుకోవాలని సూచించారు. జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ వద్ద ఉన్న ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫీసు నుంచి జిల్లా పరిషత్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు వందలాదిమందితో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచన ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అనేక హక్కులు, చట్టాలు రూపొందించి వాళ్ళ తలరాతలు మార్చిన మహానుభావుడు అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిలో అంబేద్కర్ ఫోటో పెట్టుకుని జయంతి రోజున ఘనంగా జయంతి ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం అజయ్ బాబు, ఉపాధ్యక్షులు సురేష్ బాబు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సింగనమల పాండురంగ, నాగభూషణం, భానుప్రకాష్, జోసెఫ్,ఓబులేసు రామంజి రాయుడు, లక్ష్మణ్, నరసింహులు ఆనందు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్సీ గుండమల జన్మదిన వేడుకలు

## దేవాలయలయాల్లో ప్రత్యేక పూజలు



అగళి మేజర్ న్యూస్ : మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి జన్మదిన వేడుకలను సోమవారం అగళి తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు,ఈ సందర్భంగా జెడ్పిటి సి ఉమేష్,కన్వీన కుమార్ స్వామి, ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి బస్టాండ్ వద్దకు చేరుకున్నారు, బస్టాండులోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం కేక్ ను కట్ చేసి ఘనంగా గుండమల తిప్పేస్వామి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు, అనంతరం శంకరేశ్వర స్వామి దేవాలయం వద్దకు వెళ్లి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు, ఈ కార్యక్రమానికి జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు కోడిపల్లి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి జయన్న, మాజీ సర్పంచ్ రవికుమార్ మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఇ రిగేపల్లి శ్రీనివాస్, సురేష్,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శిల్ప కెంచు యాదవ్, సర్పంచులు సన్నమ్మ రంగప్ప, కమ్మరి శివన్న,మాజీ ఎంపీపీ నరసింహప్ప రాజన్న ,షౌకత్ ఆలిఖాన్, రాజన్న, ఎంఆర్ శివన్న , బిసి సెల్ నాయకుడు తిప్పే స్వామి, ఎస్సీ సెల్ మాజీ ఎంపీటీసీ మల్లేష్, నాయకుడు భూతరాజు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మృతి

## కన్నీరు మున్నేరుగా విలపించిన కుటుంబ సభ్యులు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని బళ్లారి బైపాస్ సమీపంలో గత నెల 29వ తేదీన చైన్ స్నాచింగ్ ఘటనలో ద్విచక్ర వాహనం లో నుంచి పడి కురుగుంటకు చెందిన కటిక పద్మ అనే మహిళ నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందింది. గత నెల 29వ తేదీన ఉగాది పండుగను పురస్కరించుకొని తన భర్త కటిక రాజుతో కలసి ద్విచక్ర వాహనంలో అనంతపురం కు వస్తుండగా కురు గుంట రహదారిలోని పెట్రోల్ బంక్ వద్ద ద్విచక్ర వాహనంతో వెంబడించిన గుర్తు తెలియని యువకుడు మెడలో నుంచి చైనా లాగుకునే ప్రయత్నంలో ఆమె ద్విచక్ర వాహనంలో నుంచి పడి తీవ్రంగా గాయపడింది. దీంతో ఆమెను తొలుత అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అక్కడి నుంచి నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.

# అశాస్త్రీయ విధానాలతో నష్టపోతున్న వాల్మీకి బోయలు

## – ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చాలి – కనుమ ప్రభాకర్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : దేశంలోని వెనుకబడిన వర్గాల సంక్షేమానికి పురోగతికి రాజ్యాంగ బద్ధంగా రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తుంది. రాష్ట్రంలోని వాల్మీకి బోయలను మైదాన, ఏజెన్సీ ప్రాంతాలలో వేరువేరు కేటగిరీల కింద గుర్తించడం వలన రాజ్యాంగ పరంగా లభించిన హక్కులు కోల్పోయే ప్రమాదం నెలకొందని, ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ఇచ్చిన హామీని సత్వ రమే అమలు చేయా లని సత్యసాయి జిల్లా వాల్మీకి బోయ సంఘం అధ్యక్షులు కనుమ ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఒక జాతి ఆచార వ్యవహారాలు సంస్కృతి, సంప్రదాయాలు మేరకు ఒకే కేటగిరి గా గుర్తించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఏ జాతికి లేని విధంగా వాల్మీకి బోయలను మైదాన, ప్రాంతంలో బీసీలుగా, ఏజెన్సీ ప్రాంతంలో ఎస్టీలుగా ద్వంద విధానం లో గుర్తించడం వలన మైదాన ప్రాంతం లోని వాల్మీకి బోయలు రాజ్యాంగబద్ధంగా తమకు లభించిన హక్కులను కోల్పోవడం జరుగుతోందన్నారు. తమ న్యాయమైన హక్కుల సాధన కోసం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వా లు వాల్మీకి బోయల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి తమ సమస్యలు పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తించడానికి శాసనసభ ద్వారా తీర్మానం చేసి, పార్లమెంట్ ఆమోదం పొందడానికి కృషి చేయాలన్నారు. తమ సామాజిక వర్గానికి చెందిన శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. 2019 ఎన్నికల్లో అప్పటి దేశ ప్రధాని నరేంద్ర మోడీ కర్నూలు జిల్లాలో నిర్వహించిన ఎన్నికల సభలో వాల్మీకి బోయల రిజర్వేషన్ల అంశానికి కట్టుబడి ఉంటామని హామీ ఇవ్వడం జరిగిందని, అలాగే గతంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు వాల్మీకి బోయల సమస్య లు పరిష్కరించడానికి సత్యపాల్ కమిటీ, కారం శివాజీ కమిటీ రికమండేషన్ మేరకు వాల్మీకులకు రిజర్వేషన్ల అంశాన్ని వివక్ష త లేకుండా అందరికీ ఎస్టీలుగా గుర్తించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. గత శాసనసభ ఎన్నికల్లో సైతం కూటమి పక్షాలు వాల్మీకి బోయల సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, అధికారం పొందాక దాటవేత ధోరణి అవలంబిస్తున్నారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం, చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నేడు ఒకే కూటమిగా ఉన్నందున తమ సమస్య పరిష్కారానికి ఇరువురు కలసి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని కూటమి నాయకులు ఆయన సూచించారు. దాటవేత ధోరణి అవలంబించిన రాష్ట్రవ్యాప్తంగా గల వాల్మీకి బోయల ఐక్యంగా తమ హక్కుల సాధన కోసం పోరాటాలు కొనసాగిస్తామన్నారు. దశాబ్దాలు బోయ వాల్మీకులు ఎదురు చూస్తున్న ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం చేయాలని కోరారు.

# హార్టికల్చర్ రాష్ట్ర సదస్సు విజయవంతం చేయండి

## – ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపు




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నేడు అనంతపురం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న హార్టికల్చర్ రాష్ట్ర సదస్సు విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా సమితి,, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సమితి నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్, రాష్ట్ర రైతు సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఏ కాటమయ్య, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్ ప్రకటించిందన్నారు. వెనుకబడిన, కరువు పీడిత ప్రాంతంగా ఉన్న ఉమ్మడి అనంతపురము జిల్లాలో మామిడి, అరటి, చీనీ, బత్తాయి, దానిమ్మ, టమాట, మిర్చి, కూరగాయలు, పూలు తదితర పంటలకు కేంద్రంగా ఉంది అన్నారు. రాష్ట్రంలో ఉద్యాన పంటలకు అనువైన భూములు, కష్టపడి పండించే రైతులు ఉన్నా సాగునీటి వనరులు కరువైందన్నారు. 90శాతం వరకు సబ్సిడీతో మైక్రోఇరిగేషన్ పథకాలు అందించేందుకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉన్నా కరువుసీమలో జలసిరి పథకం ద్వారా అవసరమైన రైతులందరికీ 800 అడుగుల వరకు ఉచితంగా బోర్లు వెయ్యాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యాన రైతుల సమస్యలను చర్చించేందుకు ఈ సదస్సు ఈనెల 8 న స్థానిక జిల్లా పరిషత్ హాల్లో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, ఏఐకేఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఎం. పి సంతోష్ కుమార్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కే వి వి ప్రసాద్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్, పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్, రాష్ట్ర రైతు సంఘం నిర్వాహక అధ్యక్షులు ఏ కాటమయ్య, జిల్లా పండ్లతోట రైతు సంఘం అధ్యక్షులు అనంత రాముడు పాల్గొనడం జరుగుతుందన్నారు. జిల్లాల నుండి ఉద్యాన రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏ జిల్లా సహాయ కార్యదర్శి పి. నారాయణస్వామి, శింగనమల నియోజ కవర్గం కార్యదర్శి పి నారాయణస్వామి, రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి పి రామకృష్ణ, సిపిఐ, రైతు సంఘంబండి రామక్రిష్ణ రమేష్ చలపతి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణంకు విరాళం..



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణానికి కూడేరు గ్రామానికి చెందిన కోటన్ కారి వెంకట్రావు, లక్ష్మి బాయి కుటుంబ సభ్యులు 26,116/- ఆలయ రథ నిర్మాణం నిర్వాహకులు కరణం నాగరాజుకు సోమవారం ఆలయ సన్నిధిలోఅందచేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ.. ఈనెల 12వ తారీకు జరిగే శ్రీ సంగమేశ్వర స్వామి రథోత్సవానికి నూతన రథ నిర్మాణాన్ని చేపట్టడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం ఆలయ పూజారి మహేశ్ స్వామి వారి కుటుంబ సభ్యుల పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు, లక్ష్మీబాయి, వేణు,దీపికా భాయ్, ఆయుష్, నవీన్ కుమార్, శిల్ప , కరణం నాగరాజు, కుమ్మర వెంకట్ రాముడు, అంకే రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ఢీకొని మహిళకు గాయాలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర పరిధిలోని రుద్రంపేట వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో రమీజాబీ అనే మహిళకు గాయాలయ్యాయి. రోడ్డు దాటుతున్న సమయంలో ఒక్కసారిగా ఆర్టీసీ బస్సు ఆమెను ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆమె చేయి పూర్తిగా విరిగిందని వైద్యులు తెలిపారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా :వక్తికి గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగర శివారులోని జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడి రాజీవ్ కాలనీకి చెందిన లక్ష్మీనారాయణ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## వరసిద్ధి వినాయకుడిని దర్శించుకున్న ఆకుల కుటుంబ సభ్యులు



నార్పల,మేజర్ న్యూస్ : శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయకుడిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నట్లు నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయకుమార్ బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది మంచి పంటలు పండి రైతులు సుభిక్షంగా ఉండాలని నార్పల మండలం దిన దినాభివృద్ధి చెందాలని తెలియజేశారు. నార్పల మండల ప్రజలు,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ సంతోషంగా ఉండేలా దీవించాలని ఆ కాణిపాక వరసిద్ధి వినాయకుడిని వేడుకున్నట్లు తెలియజేశారు.

## చంద్రమౌళేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు..



మడకశిర మేజర్ న్యూస్:సత్య సాయి జిల్లా మడకశిర పట్టణం లో వెలసిన ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన శ్రీ చంద్రమౌళేశ్వరస్వామికి ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తా దులకు ఆలయ అర్చకులు కర్పూర హారతి ఫల పుష్ప ప్రసాదాలను అందించారు.

## టిప్పర్ బోల్తా ..తప్పిన పెను ప్రమాదం



నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని నల్లచెరువు పాత రైల్వే స్టేషన్ సమీపంలో కదిరి వైపు వెళ్తున్న కంకర లోడ్ టిప్పర్ అదుపు తప్పి జాతీయ రహదారిపై బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. నిరంతరం రద్దీగా ఉండే పాత స్టేషన్ వద్ద సోమవారం బోల్తా పడింది. ప్రమాదం జరిగిన సమయంలో ఏ ఒక్కరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. డ్రైవర్, క్లీనర్ల కు గాయపడడంతో చికిత్స నిమిత్తం కదిరి ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.

## హనుమాన్ విజయాత్ర బైక్ ర్యాలీకి ఎమ్మెల్యేను ఆహ్వానించిన బిజెపి నాయకులు



తాడిపత్రి మేజర్ న్యూస్: హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 12వ తేదీన శనివారం తాడిపత్రి పట్టణంలో నిర్వహించనున్న హనుమాన్ విజయాత్ర భారీ ర్యాలీకి సోమవారం స్థానిక ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి ని బిజెపి నాయకులు ఆహ్వానించారు. ఈనెల 12న తేదీన సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహించే కార్యక్రమానికి హాజరు కావలసిందిగా నిర్వాహకులు ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో చవ్వా రంగనాథరెడ్డి , మైదుకూరు ఆంజనేయులు,కృష్ణ మోహన్,చెన్న రంగనాయకులు పాల్గొన్నారు

## కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.



మడకశిర, మేజర్ న్యూస్ : కలియుగ వైకుంఠ దేవుడు వెంకటేశ్వర స్వామి ని కుటుంబ సమేతంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సోమవారం దర్శించుకున్నారు. తొలుతగా టీటీడీ అధికారులు వారికి శాలు వాలు కప్పి సన్మానించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను అధికారులు వారికీ అందజేశారు. అనంతరం నేడు గుండు మల తిప్పేస్వామి జన్మదిన సందర్భంగా శ్రీవారి సన్నిధిలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గుండుమల తిప్పేస్వామి కుటుంబ సభ్యులు, విజయ్ కుమార్, కుమార్తె రూపశ్రీ పాల్గొన్నారు.

## వైభవంగా నాగుల కట్ట ప్రతిష్ట

తలుపుల, మేజర్ న్యూస్: మండల కేంద్రానికి సమీపాన ఉన్న ఏటి గంగమ్మ ఆలయ ఆవరణలో సోమవారం నూతనంగా నిర్మించిన నాగుల కట్ట ప్రతిష్ట అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎగువ పేట కాలనీకి చెందిన రమణమ్మ, వెంకట రమణ దంపతులు నాగుల కట్ట ను నిర్మించారు. పురోహితుడు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వేద మంత్రాలతో పూజలు, హోమం నిర్వహించి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఆవరణంలో మామిడి తోరణాలతో, విద్యుత్ కాంతులతో అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. నాగుల కట్ట నిర్మించిన



దంపతులకు కమిటీ సభ్యులు సన్మానించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలి

### – జిల్లా కలెక్టర్‌కు ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు విజ్ఞప్తి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: తాడిపత్రి మండలం ఎర్రగుంటపల్లి, బుగ్గ గ్రామాలలో 544డి రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్ళు కోల్పోయిన ప్రజలకు న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలని ఏపీ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ వినోద్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ ఇళ్ళు కోల్పోయిన బాధితులకు 2023 లో నిర్వహించిన గ్రామ సభలలో ప్రకటించిన ధరల మేరకు పరిహారం చెల్లించాలన్నారు. బాధితులకు 3 సెంట్ల స్థలము, ఇంటి నిర్మాణానికి కనీసం రు. 10 లక్షలు ఆర్థిక సహాయం అందించాలన్నారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్ట పోయిన ఇళ్లకు , భూములకు నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి జి రాజారాం రెడ్డి, ,బిహెచ్ రాయుడు, ఎర్రగుంటపల్లి మాజీ సర్పంచ్ యుగంధర్



,నవీన్ గాంధీ, బెస్త వెంకట రంగయ్య, నారాయణస్వామి, నవీన్ కుమార్ , గంగాధర్, రాజశేఖర్ రెడ్డి, ప్రసాద్, ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంగమేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్ వార్షికోత్సవం...

### – మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్, పాఠశాల కరస్పాండెంట్ లోకనాథ్...

కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలం కూడేరు గ్రామం నందు మండల కేంద్రంలోని శ్రీ సంగమేశ్వర ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం 30 సంవత్సరాల వార్షికోత్సవాలు ఘనంగా జరుపుకున్నారు, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్, రవి కృప గ్రూప్ సంస్థ లు అధినేత రవికృప వన్నూరప్ప, వివిధ పాఠశాల కరెస్పాండెట్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 1998 వ సంవత్సరంలో పాఠశాలను ప్రారంభించడం జరిగిందని, ఇప్పటికీ 2025 సంవత్సరానికి 30వ వార్షికోత్సవాలకు వెళ్లడం జరిగిందని, ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యాన్ని కరస్పెండెంట్ లోకనాథ్,ని పలువురు అభినం దించారు ప్రశంసించారు, సంగమేశ్వర స్కూల్ నందు విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు, మంచి క్రమశిక్షణ, వీటితోపాటు ఆటపాటలతో విద్యార్థినీ విద్యార్థులకు మంచి లోకజ్ఞానం కూడా విద్యార్థులకు



తెలియజేస్తున్నట్లు వారు తెలియజేశారు, విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృత కార్యక్రమాలు తల్లిదండ్రులకు గ్రామ ప్రజలకు ఎంతగానో ఆకట్టుకున్నాయి, పిల్లలు దేశ నాయకుల పాటలతో డ్యాన్సులు తల్లిదండ్రులకు అబ్బురపరిచి సంతోషపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శవ రాజకీయాలను ప్రజలు నమ్మరు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ... గ్రామాలలో వ్యక్తిగత ఘర్షణలతో చనిపోయిన వ్యక్తికి రాజకీయరంగు పులిమి.. రాజకీయ పబ్బం కోసం... శవరాజకీయాలు చేస్తే ప్రజలు సహించరని టిడిపి ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ గంత శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో ఖండించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సొంత చిన్నాన్న వివేకానంద హత్య కేసులో న్యాయం చేయలేకపోయారని, సొంత చెల్లెలు, తల్లికు పట్టించుకోకుండా , ఆస్తులను సమానంగా పంచకుండా అన్యాయం చేశారని విమర్శించారు. ఇక రాప్తాడు నియోజకవర్గం లో రామగిరి మండలంలో ఇటీవల ఘర్షణలో చనిపోయిన కురుబలింగమయ్య ఘటనలోతోపుదుర్తి సోదరులు వైయస్ జగన్ కు తప్పుడు సమాచారం ఇచ్చి ... శవ రాజకీయాలు చేసి ప్రజల మధ్య చిచ్చు పెట్టి.. రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని, ప్రజలందరికీ వాస్తవాలు తెలుసునని శ్రీనివాసులు పేర్కొన్నారు. మాజీ సీఎం జగన్ కు చిత్తశు ద్ధి ఉంటే గత వైసిపి ప్రభుత్వంలో హత్యకు గురైన కుటుంబాలను పరామర్శించాలని ఆయన విమర్శించారు.

# హత్య నిందితుడు అరెస్ట్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం టౌన్, కోర్ట్ రోడ్డులో ఐటిఐ మిట్ట మీద వున్న లింగమయ్య బిర్యానీ సెంటర్లో పనిచేస్తున్న ఇద్దరు వంట మాస్టర్ లు మృతుడు నూర్ మహమ్మద్ మరియు నిందితుడు అక్కిమి శ్రీధర్ మధ్య ఉన్న మనస్పర్థలు వలన ఈ హత్య జరిగింది. వివరాలు షేక్ నూర్ అహమ్మద్ వయస్సు 43 సం,, రాలు , చిన్మయ నగర్ , రాప్తాడు మండలం లో నివాసం వుంటూ ఐటిఐ మిట్ట మీద ఉన్న లింగమయ్య బిర్యాని సెంటర్ లో వంట మాస్టారు గా పనిచేస్తున్నాడు , అదే బిర్యాని సెంటర్ లో రహమత్ నగర్ లో నివాసం ఉంటున్న అక్కిమి శ్రీధర్ కూడా వంట మాస్టారు గా పనిచేస్తున్నాడు, వీరిద్దరూ మధ్య చాలా కాలం నుంచి స్నేహం కూడా కలదు ...

హత్యకు కారణం శ్రీధర్ కు వివాహం అయి బార్య తో విడాకులు తీసుకొని , ఒంటరిగా బిర్యానీ సెంటర్ లొనే ఉండేవాడు, సదరు నూర్ అహమ్మద్ శ్రీధర్ ని అప్పుడప్పుడు నీకు మగతనం లేదు గాండు గాడివి అందుకే నీ భార్య నిన్ను వదిలేసి విడాకులు ఇచ్చి ఇంకో పెళ్లి చేసుకుంది అని హేళనగా మాట్లాడి అవమాన పరిచే వాడు ...ఈ అవమానాన్ని జీర్ణించుకోలేని శ్రీధర్ నిన్నటి దినం అనగా 06.04.2025 వ తేదీ మధ్యాహ్నం 3.30 సమయంలో రహమత్ నగర్ 3 వ క్రాస్ లో ఉన్న లింగమయ్య బిర్యానీ ఓనర్ కు చెందిన రూమ్ లో సదరు నూర్ అహమ్మద్ నిద్ర పోతుండగా , శ్రీధర్ బండ రాయి తో తలపైన కొట్టి చంపి వేసినాడు.....

అరెస్ట్:- సదరు ముద్దాయి అయిన శ్రీధర్ ను అనంతపురం 2 టౌన్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది ఈరోజు ప్రకాష్ రోడ్ లో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడమైనది....

# పన్ను దారులు 5 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోండి..

## – మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ

తాడిపత్రి మేజర్ న్యూస్ :2025–26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తిపన్ను ముందస్తుగా చెల్లించే వారికి ఐదు శాతం ప్రభుత్వం రాయితీ కల్పించినట్లు మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాడిపత్రి పురపాలక పరిధిలోని ఇంటి పన్ను, ఖాళీ జాగా ప న్నుల ను ఈ నెల 30వ తేదీ లోపల చెల్లించి 5 శాతం రాయితీని మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు.

# అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయండి

## – ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఈనెల 14న భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల పెన్నిధి,భారతరత్న బిఆర్ అంబేద్కర్ 135 జయంతిని పురస్కరించుకొని నిర్వహించనున్న జై భీమ్ ర్యాలీ కరపత్రాలను సోమవారం నగరంలోని ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో నాయకులు ఆవిష్కరించారు. నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగం రచించి దళితులకు రిజర్వేషన్లు, సంక్షేమ ఫలాలు అందించిన మహనీయుడు అంబేద్కర్ ను ప్రతి దళితుడు స్మరించుకొని, ఘన నివాళులర్పించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సి తిరుపాల్ , జిల్లా అధ్యక్షులు ఎం అజయ్ బాబు, ఉపాధ్యక్షులు కె ఆర్ సురేష్ బాబు,కార్యదర్శి జూటూరు పెద్దన్న, ట్రెజరర్ ఎం ఓబులేసు నరేష్,చిరంజీవి, జోసెఫ్, లక్ష్మణ్ , సంపత్, నరసింహులు, రాయుడు, రామంజి, బాలు పాల్గొన్నారు.

# మోయిన్ ఖాన్ చికిత్సకై ఆర్థిక సాయం



కదిరి, మేజర్ న్యూస్: ఇటీవల మునిసిపల్ పరిధిలోని కుటాగుళ్ళ కు చెందిన బీటెక్ ఫైనల్ ఇయర్ చదువు తున్న మోయిన్ ఖాన్ అనే యువకుడు ప్రమాదానికి గురయ్యాడు. ప్రస్తుతం బెంగళూరు లో చికిత్స పొందు తుండగా చికిత్స నిమిత్తం రూ. 20వేల రూపాయలు ఆర్థిక సాయం మోయిన్ ఖాన్ తండ్రికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేఎస్ షానవాజ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్య క్షుడు అల్లాబాకష్, డిసిసి ప్రధాన కార్యదర్శి జైనుల, కుటాగుల్ల కాంగ్రెస్ నాయకుడు సనా వుల్లా తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్‌లో గుర్తుతెలియని మహిళ మృతి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని రైల్వే స్టేషన్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న భవనంలో గుర్తు తెలియని మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం ఉదయం గుర్తించారు. తీవ్రమైన దుర్వాసన పెద్దజల్లుతుండడంతో స్థానికులు సమాచారాన్ని రైల్వే పోలీసులకు అందించారు. దీంతో రైల్వే ఎస్సై వెంకటేష్ సంఘటన స్థలాన్ని తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా 60 నుంచి 70 ఏళ్ల వయస్సు ఉన్న గుర్తు తెలియని మహిళ గత కొద్దిరోజుల క్రితమే మృతి చెందినట్లు గుర్తించినట్లు ఆయన తెలిపారు. తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతుండడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోని మార్చురీకి తరలించామని తెలిపారు. సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# గురుకులం బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డైరెక్టర్



తాడిపత్రి మేజర్ న్యూస్ : సింగనమల నియోజకవర్గం కొర్రపాడు సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం బాలికల పాఠశాలను సోమవారం మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలపై పత్రికలలో వస్తున్న కథనాలపై డైరెక్టర్ స్పందించారు. వాస్తవాలను తెలుసుకునేందుకు ఆకస్మిక తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. స్కూల్లోని విద్యార్థులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి పాఠశాలలో జరుగుతున్న విషయాలపై ఆరా తీశారు. నిర్వహణ సీసీ కెమెరాలు పనితీరు, రికార్డుల నిర్వహణ అమలు చేస్తున్న మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమలమ్మ మాట్లాడుతూ పేద విద్యార్థుల భవిష్యత్తు కు బాటలు వేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అన్నారు. వసతులపై సమస్యల ను నేరుగా విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు కావలసిన అన్ని వసతులు కచ్చితంగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనకే తెలియజేయుచుని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశ్రయ ఆశ్రమానికి నిత్యవసర సరుకుల వితరణ




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లా పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో హెల్పింగ్ హాండ్స్ ఫర్ ఓల్డ్ ఏజ్ హోమ్, అర్ఫన్ హోమ్స్ పేరిట సోమవారం అనంతపురం రూరల్ మండలం కాటి గాని కాలువ గ్రామంలోని ఆశ్రయ అనాథ, వృద్ధాశ్రమంలో రిటైర్డ్ హెచ్ఎం, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా ఈసీ సభ్యులు కే .ఆదిలక్ష్మి తన తల్లి జ్ఞాపకం రు. 4,000 రూపాయలు విలువ చేస నిత్యవసర సరుకులను ఆశ్రమం నిర్వాహకులు కృష్ణారెడ్డి, దేవి దంపతులకు అందజేశారు. పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ పెన్షనర్ల హక్కుల సాధన కోసం తోపాటు సామాజిక సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రతినెల ఒక వృద్ధా, అనాధాశ్రమానికి పెన్షనర్ల ఆధ్వర్యంలో చేయుత అందిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శీలా జయరామప్ప, గౌ.సలహాదారు గోవిందరాజులు, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సేవా కార్యక్రమం నిర్వాహకులు డి. ప్రభాకర్, క్రిష్టప్ప, వేణుగోపాల్, సభ్యులు సావిత్రి దేవి, అనంతయ్య పాల్గొన్నారు.

# ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి..

## ఎస్ఐ విజయ్ కుమార్



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల వ్యాప్తంగా వున్న ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని ఎస్ఐ విజయ్ కుమార్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని ద్విచక్ర వాహన దారులులు మరియు ఆటోలు, కారు, ఐచర్ , లారీ,వివిధ రకాల వాహన దారులు వాటికి సంబంధించిన ఆర్సీ రికార్డ్స్, లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్, నెంబర్ ప్లేటు, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. ఫోర్ వీలర్ డ్రైవింగ్ చేసేవారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు.ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్యాసింజర్లను ఎక్కించరాదని తెలిపారు. యూనిఫామ్ తప్పనిసరిగా ఉంచుకోవాలని అన్నారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.